

రెబ్బెన మండలంలోని గంగాపూర్ జాతరను విజయవంతంగా నిర్వహించాలని ఎస్పీ నితికా పంత్ అధికారులకు సూచించారు. గంగాపూర్ గ్రామంలోని వేంకటేశ్వర స్వామిని వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతరను శాంతియుతంగా నిర్వహించేందుకు చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు. ఆలయ పరిసర ప్రాంతాలను పరిశీలించి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## గంగాపూర్ జాతరకు పటిష్ట భద్రత


# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ మంగళవారం | 6 జనవరి 2026 | ■ 12 పేజీలు




# 'శున'కాలు పీకుతున్నాయ్

## వీధి కుక్కలతో ప్రజలు బెంబేలు

- రెచ్చిపోతున్న వీధికుక్కలు..
- రోజుకో చోట కుక్కల దాడులు
- చిన్నారులను చిదిమేస్తున్న పట్టించుకోని యంత్రాంగం
- భైంసా పట్టణంలో వీధి కుక్కలతో ప్రజల బెంబేలు..
- ఒకే కుక్క 30 మందిపై దాడి
- కంటపడిన వారందరినీ వేటాడుతూ తీవ్రంగా గాయర్చిన వైనం
- ప్రాణభయంతో పరుగులు తీసిన బాధితులు
- బాధితులతో కిక్కిరిసిన ఏరియా ఆస్పత్రి..
- హాహాకారాలతో మిన్నంటిన రోదనలు
- అధికారుల తీరుపై నగర ప్రజల ఆగ్రహం



10

■ ప్రభాత సమాచారం, ముథోల్

వీధి కుక్కలు సింహాలుగా మారి దాడులు చేస్తున్నాయి. ఇంటికి కాపలా వుండే విశ్వాస జంతువుగా ఎంతో ప్రేమగా చూసే కుక్కలు వికృతంగా దాడులు చేస్తున్నాయి. పెంపుడు కుక్కలు, వీధి కుక్కలు ప్రాణాలు తీసే క్రూర జంతువులుగా మారాయి. దారి వెంట నడవాలంటే పిల్లలు, పెద్దలు జంకుతున్నారు. రోడ్డు మీద ఎవరైనా కనపడితే చాలు కుక్కలు మీదపడి దాడి చేస్తున్నాయి. పట్టణాల్లో, పల్లెల్లో వీధికుక్కలు రెచ్చిపోతున్నాయి. ప్రాణాంతకంగా మారుతున్న వీధికుక్కల దాడులపై అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదు. భైంసా పట్టణంలో సోమవారం ఓ శునకం బీభత్సం సృష్టించింది.. బట్టిగల్లి, కడ్డ హోటల్, బస్టాండ్ ఏరియా లాంటి తదితర ప్రాంతాల్లో 30మందికిపై కుక్కలు దాడి చేశాయి. దీంతో భైంసా ఏరియా ఆసుపత్రి మొత్తం కుక్క కాటుకు గురైన బాధితులతో నిండిపోయింది. అయితే నిమిష నిమిషానికి బాధితుల సంఖ్య పెరుగుతూనే ఉంది. అధికారులు వెంటనే స్పందించి వీధి కుక్కలను పట్టుకోవాలని పలువురు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో వీధి కుక్కలను పట్టుకోవాలని పలువురు ప్రజలు అడిషనల్ కలెక్టర్‌కు సైతం తెలిపారు. మున్సిపాలిటీ నిర్లక్ష్యంతోనే కుక్కలు ఇలా రెచ్చిపోతున్నాయని స్థానిక బాధిత ప్రజలు వాపోతున్నారు.





4

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

- రహదారి భద్రత ప్రతీ ఒక్కరి బాధ్యత
- హెల్మెట్ లేని ప్రయాణ ప్రమాదకరం..
- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్
- హీలియం బెల్లూన్లు ఎగురవేసి రోడ్డు భద్రతా మాసోత్సవాలు ప్రారంభం..

జిల్లాలో రోడ్డు ప్రమాదాలను అరికట్టడమే లక్ష్యంగా 2026 జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు ప్రారంభమయ్యాయి. స్థానిక ఎన్టీఆర్ కూడలిలో కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్ హీలియం బెలూన్లను ఎగురవేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతీ ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను పాటించడాన్ని ఒక సామాజిక బాధ్యతగా గుర్తించాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు డ్రైవర్లు సీట్ బెల్ట్ ధరించడం ద్వారానే ప్రాణరక్షణ సాధ్యమవుతుందన్నారు. రవాణా, పోలీస్ శాఖల సమన్వతో రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు.

## రైతు సమస్యలు పట్టవా..?

ఎంపీ, ఎమ్మెల్యేలకు రైతుల గురించి పట్టింపు లేదని మాజీ మంత్రి జోగు రామన్న విమర్శించారు. ఎంపీ, ఎమ్మెల్యేలకు రైతుల సమస్యలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి బాటలోనే ఎంపీ, ఎమ్మెల్యేలు నడుస్తున్నారన్నారు. రంగు మారిన సోయా కొనుగోలు చేయాలని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులు సోమవారం కలెక్టరేట్‌ను ముట్టడించారు. కలెక్టరేట్ ఎదుట బైఠాయించి ఆందోళన చేపట్టారు.





8

## నాగోబా జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు

- త్వరలో జిల్లాకు సీఎం రేవంత్ రాక
- 13లోగా ఏర్పాట్లు పూర్తి చేయాలి
- నాగోబా జాతరపై సీఎంవో ప్రత్యేక నిఘా
- జాతర ఏర్పాట్లకు నిధుల కొరత లేదు
- నాగోబా జాతర పనుల్లో జాప్యం వద్దు
- సమన్వయంతో పని చేయాలి
- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్‌లోని నాగోబా ఆలయంలో 18 నుంచి 25 వరకు నిర్వహించనున్న నాగోబా జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ రాజార్షి షా తెలిపారు. సోమవారం నాగోబా దేవాలయాన్ని కలెక్టర్, ఐటీడీఏ పీవో యువరాజ్ మర్మాట్‌లు సందర్శించారు. ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం నాగోబా జాతర, దర్బార్ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. జాతర ఏర్పాట్లలో ఆలసత్వం వద్దని 13లోగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు.



# 'ప్రజావాణి' దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు
- టెన్త్‌విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించాలి
- విద్యార్థులను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు
- నిర్మల్ జిలా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, జనవరి 5 (ప్రభాత సమాచారం)**

ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆమె స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్‌కు సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వెంట వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు ఇండ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసేలా కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ వసతి గృహాలను ప్రత్యేక అధికారులు తనిఖీలు చేస్తూ ఉండాలని తెలిపారు. పిల్లలకు వసతి గృహాల్లో కల్పిస్తున్న వసతులు, తదితర వివరాలు అన్నింటినీ ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌లలో తప్పనిసరిగా పొందుపరచాలని చెప్పారు. ప్రత్యేక అధికారులు వసతి గృహాలను తనిఖీ చేసినప్పుడు పదవతరగతి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడుతూ, వారి వార్షిక పరీక్షల సన్నద్ధత వివరాలు తెలుసుకుంటూ, వారి అనుమానాలు, ఒత్తిడులను దూరం చేయాలని తెలిపారు. జనవరి ఒకటి నుంచి ప్రారంభమైన ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని ఈ నెల 31 తేదీ వరకు విజయవంతంగా కొనసాగించాలని అన్నారు. పోలీసు, కార్మిక, శిశు సంక్షమ, తదితర సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, బాల కార్మికులను బంధ విముక్తులు



చేయాలని వివరించారు. బాల కార్మికులను గుర్తిస్తే, 1098 బాలల సంరక్షణ హెల్ప్ లైన్ నంబరుకు సమాచారం అందించే విధంగా ప్రజల్లో అవగాహన కలిగించాలని తెలిపారు. జిల్లాలో యూరియా పంపిణీలో రైతులకు ఎటువంటి ఇబ్బందికి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని వివరించారు. నర్సరీల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. నూతన సంవత్సరంలో, శాఖల వారిగా సంవత్సరం పాటు చేపట్టబోయే పనులకు సంబంధించి, మూడు నెలలు, ఆరు నెలలు, సంవత్సర ప్రణాళికలు రూపొందించుకొని, లక్ష్యల సాధనకు కృషి చేయాలని అన్నారు. రాబోయే గోదావరి పుష్కరాలకు సంబంధించిన పుష్కర ఘాట్ల ఏర్పాట్ల గురించి, తహశీల్దార్లు నిర్దేశించిన ప్రొఫార్మాలో వివరాలు వెంటనే అందించాలని తెలిపారు. అనంతరం ఎస్సీ విద్యార్థులకు అందించే ఉపకార వేతనాలకు సంబంధించి, కలెక్టర్ అధికారులతో కలిసి గోడ ప్రతులను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ పాల్గొన్నారు.



# ఫిర్యాదుదారులకు సత్వర న్యాయం చేయాలి

ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, జనవరి 5 (ప్రభాత సమాచారం)**

సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల రోజున జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి ప్రజలు జిల్లా ఎస్పీ గారిని నేరుగా కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. సమస్యలను విన్న జిల్లా ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలిచ్చి బాధితుల సమస్యల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్రతి ఒక్క సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి శాశ్వతంగా పరిష్కారం చూపాలని ఆదేశాలు ఇచ్చారు. ఈరోజు పోలీసు ముఖ్య కార్యాలయంలో దాదాపు 29 మంది



ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవించుకున్నారు. సమస్యలను విన్నవించుకున్న వారిలో భూ సమస్యలు, ఫోర్జరీ సమస్యలు, అన్నదమ్ముల కుటుంబ తగాదాలు, వివిధ కేసులకు సంబంధించిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ గారికి ప్రజలు నేరుగా తెలియజేశారు. సుదూర ప్రాంతాల ప్రజలు జిల్లా ఎస్పీ గారికి సమాచారం అందించాలన్న సమస్యలను విన్నవించాలన్న మెసేజ్ యువర్ ఎస్పీ అనే కార్యక్రమం ద్వారా ప్రారంభించబడిన 8712659973 నెంబర్ కు వాట్సప్ ద్వారా సమాచారం కానీ ఫిర్యాదులను కానీ తెలియజేయవచని సూచించారు. కార్యక్రమంలో సిసి కొండరాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత, సిబ్బంది వామన్ తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ఆదిలాబాద్, జనవరి 5 (ప్రభాత సమాచారం)**

సోమవారం పట్టణంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులుతో ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ నుండి బాబు జగ్జీవన్ రావ్ చౌరస్తా నుండి తిరిగి ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ అదిలాబాద్ వరకు విద్యార్థులతో సైబర్ నేరాల అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో సురేందర్ ఏఎస్ఐ, సైబర్ సెక్యూరిటీ కోఆర్డినేషన్ సెంటర్ అదిలాబాద్ సిబ్బంది వై సంతోష్ బి ఏసుదాస్ సాయి శివ అబ్దుల్ ఆహాద్‌లో పాల్గొని ఫ్రాడ్ ఫుల్ స్టాప్ ఐదవ వారం మేరా లాగిన్, మేరా రూల్‌లో భాగంగా కస్టమర్ కేర్ ఫ్రాడ్స్‌పై అవగాహన కల్పించారు.

## 7 తులాల బంగారం చోరీ

**ఆసిఫాబాద్, జనవరి 5 (ప్రభాత సమాచారం)**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో దొంగలు రెచ్చిపోతున్నారు. ఆలయాలతో పాటు తాళాలు వేసి ఉన్న టార్గెట్ చేసి దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఆదివారం రాత్రి కాగజ్‌నగర్ పట్టణంలోని సర్కిల్స్ కాలనీలోని బింగి మాధవి ఇంట్లో దొంగలు చోరీకి పాల్పడ్డారు. రాత్రి ఇంట్లో ఎవరూ లేకపోవడంతో దొంగలు తాళాలు పగులగొట్టి ఇంట్లో చొరబడిన దుండగులు 7తులాల బంగారం చోరీకి పాల్పపడ్డారు.



## బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఇంద్రవెల్లి, జనవరి 5 (ప్రభాత సమాచారం)**

బాధిత కుటుంబానికి అండగా ఉంటామని, జిల్లా పోలీసు వ్యవస్థకు కానిస్టేబుల్ మరణం తీరని లోటని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. ఇచ్చోడలో నివాసముంట్ను రాథోడ్ విలాస్(35) ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. కాగా సోమవారం ఉదయం గుండెపోటు రావడంతో ఇచ్చోడ నుండి ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎస్పీ అఖిల్ మహాజన్ కానిస్టేబుల్ రాథోడ్ విలాస్ స్వగ్రామం సోనాల మండలంలోని సంపత్ నాయక్ తండాకు వెళ్లి ఆయన పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. తక్షణ సాహాయం కింద కు



టుంబ సభ్యులకు రూ.30 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కానిస్టేబుల్ రాథోడ్ విలాస్(35) మరణం తీరని లోటని, బాధిత కుటుంబ సభ్యులకు పోలీసు శాఖ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో సిఐలు గురుస్వామి, ప్రసాద్, ఎస్సైలు సాయన్న, సంజయ్ కుమార్, శ్రీ సాయి, పోలీసు అసోసియేషన్ జనరల్ సెక్రటరీ సత్యనారాయణ పాల్గొన్నారు.

## మునిపెల్లిలో గ్రామసభ

**లక్ష్మణచాంద, జనవరి 5 (ప్రభాత సమాచారం)**

మండలంలోని మునిపెల్లి గ్రామంలో సోమవారం గ్రామ సభ నిర్వహించారు. కేంద్రం ప్రవేశపెట్టిన నూతన భవనాల నిర్మాణాల గురించి చర్చలు జరిపారు. ఇందులో ప్రస్తుతం ఉన్న గ్రామపంచాయతీ శిథిలావస్థలో ఉన్నందున కొత్తది నిర్మించాలని అభిప్రాయపడ్డారు. మహిళలకు వీవో ఐకేపీ భవనం, అంగన్ వాడీ కేంద్రానికి నూతన భవన నిర్మాణాల గురించి చర్చించారు. గ్రామంలోని వీధుల్లో సోలార్ బల్బులు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమావేశంలో సర్పంచ్ మేడిపల్లి సునీత, ఉప సర్పంచ్ రంజిత్ రెడ్డి, సెక్రటరీ అరుణ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయురాలిపై చర్యలు తీసుకోవాలని రోడ్డెక్కిన విద్యార్థులు

**ఆసిఫాబాద్, జనవరి 5 (ప్రభాత సమాచారం)**

విద్యార్థిని కొట్టిన హిందీ టీచర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు ఆదివారం రాత్రి రోడ్డెక్కి ఆందోళన చేపట్టారు. కాగజ్ నగర్ పట్టణంలోని ఏకలవ్య మోడల్ స్కూల్ లో ఆదివారం రాత్రి విద్యార్థులు టీవీ చూస్తుండగా హిందీ టీచర్ వచ్చి ఓ విద్యార్థిని కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయని, ప్రశ్నించిన తమను దుర్భాషలాడారని విద్యార్థులు ఆరోపించారు. ఆమె పై చర్యలు తీసుకోవాలని రోడ్డు పై ఆందోళనకు దిగగా పోలీసులు జోక్యం చేసుకుని న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.





# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి



- అధికారులు ప్రజా అర్జీలను నిర్లక్ష్యం చేయొద్దు
- క్షేత్ర స్థాయిలో అర్జీల పరిష్కారానికి కృషి చేయాలి
- సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి
- అధికారులు జవాబుదారీగా వ్యవహరించాలి
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్..

**మంచిర్యాల, జనవరి 5 (ప్రభాత సమాచారం)**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య, డిప్యూటీ ట్రైనీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీలతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మంచిర్యాల పట్టణం రామ్ నగర్ కు చెందిన కోమాకుల పోచమ్మ తనకు లక్షెట్టిపేట మండలం ఉత్కూర్ చౌరస్తా శివారులో గల భూమిని కొందరు అక్రమంగా తీసుకున్నారని, ఈ విషయమై విచారించి తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. లక్షెట్టిపేట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన తిప్పని అనిత తాను రిజిస్ట్రేషన్ దస్తావేజు ద్వారా కొనుగోలు చేసిన భూమిని తన పేరిట రెవెన్యూ రికార్డులలో జమాబంది చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జన్నారం మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన నాయిని లక్ష్మ గ్రామపంచాయతీ రోడ్డు నుండి తన ఇంటికి రాకపోకలు సాగించేందుకు గల త్రోవను ఉద్దేశం పూర్వకంగా మూసివేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని, తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణంలోని వార్డు నెంబర్ 32కు చెందిన బాల కవిత తాను ఇందిరమ్మ ఇంటి కొరకు దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వ ఉద్యోగులుగా చూపిస్తుందని, తనకు ఉద్యోగం లేదని, వివరాలను సవరించి తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణంలోని పాత గర్మిళ్ళ ప్రాంతానికి చెందిన అందే లక్ష్మ తనకు భూమి ఉందని ఇల్లు నిర్మించుకునేందుకు ఇందిరమ్మ ఇంటి పథకం వర్తింపజేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణం ఎన్.టి.ఆర్. నగర్‌కు చెందిన చింతల లక్ష్మ తన భర్త చనిపోయారని, ఎల్లంపల్లి బ్యాక్ వాటర్ ప్రమాదంలో తన కుమారుడు సైతం మృతి చెందినందున, తనకు ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హైటెక్ సిటీ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మంచిర్యాల పట్టణంలోని 29వ వార్డులో విద్యుత్ దీపాలు, ఓపెన్ జిమ్ పరికరాల మరమ్మత్తులు, గ్రీన్ మ్యాట్ ఏర్పాటు, మూత్రశాలలు ఇతర సౌకర్యాలు కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# నిత్యా జీవనశైలిలో వ్యక్తిత్వ వికాసానికి పుస్తక పఠనమే పునాది




- కాలమేఘం-కవిత సంపుటి పుస్తకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**ఆదిలాబాద్, జనవరి 5 (ప్రభాత సమాచారం)**

నిత్యా జీవనశైలిలో వ్యక్తిత్వ వికాసానికి పుస్తక పఠనమే పునాది అని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. సోమవారం పట్టణంలోని బంగారుగూడ ఆదర్శ పాఠశాలలో జరిగిన 'కాలమేఘం-కవిత' సంపుటి పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వ్యక్తిత్వ వికాసానికి పుస్తక పఠనకు పునాది అని, ప్రతి ఒక్కరు పుస్తక పఠనాన్ని అలవరచుకోవాలని అన్నారు. విద్యార్థులు పరిజ్ఞానాన్ని అందించే పుస్తకాలతో పాటు ప్రముఖుల చరిత్రలను చదవాలన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధికి అన్ని పాఠశాలల్లో గ్రంధాలయాలు, రిడింగ్ రూంల ఏర్పాటుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. గ్రంథలయాలకు వెళ్ళి చదువుకునే సంస్కృతిని అలవర్చుకోవాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, ప్రతి విద్యార్థి లక్ష్యన్ని నిర్దేశించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక



కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ క్రార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్, గ్రంథలయ సంస్థ చైర్మెన్ ఏం.నర్సయ్య, మాజీ డైరీ చైర్మెన్ లోక భూమారెడ్డి, పలువురు రచయితలు నారాయణ, సంతోష్, బాలన్న, ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్, పుస్తక రచయిత చిందం ఆశన్న, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



## కెనడా నుంచి మామడకు

**మామడ, జనవరి 5 (ప్రభాత సమాచారం)**

కుక్క ఏంటీ విమానమేంటీ లెక్కేంటి అన్న విషయాలు కాస్త అయోమయంగా ఉన్నాయి కదూ.. ఆ సంగతి పూర్తిగా తెలుసుకుంటే ఆశ్చర్యంగానూ ఉంటుంది. చిత్రంలో కనిపిస్తున్న ఈ శునకం కెనడాకు చెందిన ఓ జాతిది. టోరోంటోలో ఉండే నిర్మల్‌కు చెందిన రవితేజ–సౌమ్య దంపతుల పెంపుడు కుక్క ఇది. ఇటీవల వారు స్వదేశానికి వచ్చేటప్పుడు దానిని అక్కడే వదిలితే ఇబ్బంది పడుతుందని వెంట తెచ్చుకున్నారు. అందుకు అనేక నిబంధనలు ఉంటాయని పెంపుడు కుక్క 'షిరో' మనదేశానికి తెచ్చిన తీరును వారు వివరించారు. కుక్కను తీసుకురావాలంటే యజమాని తప్పకుండా దాని వెంట ఉండాలి. వ్యక్తిగత వినియోగానికే తప్ప విక్రయించేందుకు కుదరదు. ఆ దేశ వెటర్నరీ డాక్టర్ ఆరోగ్య ధ్రువపత్రం ఇవ్వాలి. అన్ని రకాల టీకాలు ఇచ్చి ఉండాలి. ఎనిమల్ క్వారంటైన్ సర్వీసెస్ సంస్థ నుంచి నిరభ్యంతర పత్రం తీసుకోవాలి. దాని శరీరంలో మైక్రోచిప్ అమర్చి ఉండాలి. తద్వారా యజమానితో పాటు అన్ని వివరాలు తెలుస్తాయి. వీటన్నింటికి_నడాలో 50 డాలర్ల రుసుము చెల్లించాలి. ఆ తర్వాత భారత ప్రభుత్వం నుంచీ ఎన్వోసీ తీసుకోవాలి. అన్ని విమాన సర్వీసుల్లో ప్రయాణానికి అనుమతి ఇవ్వరు. కొన్ని సంస్థలు యజమాని ప్రయాణించే సీటు దగ్గరే ప్రత్యేక బ్యాగులో తెచ్చుకునే వెసులుబాటునిస్తాయి. బరువు, ఎత్తు, పొడవు, వెడల్పు విషయంలోనూ నిబంధనలుంటాయి. ఎయిర్ పోర్టులో వైద్యులు మరోసారి పరీక్షంచి లోపలికి పంపిస్తారు. తర్వాత మన దేశంలో దిగగానే ఎనిమల్ క్వారంటైన్ తనిఖీ ఉంటుంది. మన దేశం నుంచి ఇతర దేశాలకు తీస్కువెళ్లేందుకు పలు నిబంధనలు ఉంటాయి. దేశాన్ని బట్టి అవి మారుతుంటాయి. మన దేశానికి చేరేందుకు 400డాలర్లు ఖర్చయ్యింది.



## నిబంధనలు పాటించు..
## ప్రమాదాలను అరికట్టు

**ఆదిలాబాద్, జనవరి 5 (ప్రభాత సమాచారం)**

నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడిపినప్పుడే ప్రమాదాలను అరికట్టవచ్చని ఆదిలాబాద్ రెండో శ్రేణి న్యాయమూర్తి రామస్వామి పేర్కొన్నారు. సురక్ష అభియాన్–2026లో భాగంగా రహదారి భద్రత వారోత్సవాలను పురస్కరించుకుని సోమవారం జిల్లా న్యాయ సేవా సదన్ భవన్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నిబంధనలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ ప్రధాన న్యాయవాది గంగారాం పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన కలెక్టర్

- ఈవీఎం గోదాం వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి
- భద్రత విషయంలో నిర్లక్ష్యం వహించొద్దు
- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, జనవరి 5 (ప్రభాత సమాచారం)**

ఈవీఎం గోదాం భద్రత నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్ల పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక శాంతినగర్‌లోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్లు (ఈవీఎంలు) భద్రపరిచే గోదాంను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతి నెలా నిర్వహించే సాధారణ తనిఖీల్లో భాగంగా గోదాంను సందర్శించిన కలెక్టర్, అక్కడి భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు, ఈవీఎంలపై ఉన్న సీల్‌ల స్థితి, ప్రవేశ, నిష్క్రమణ రిజిస్టర్లు తదితర అంశాలను నిశితంగా పరిశీలించారు. ఈవీఎంల భద్రతలో ఎలాంటి లోపాలకు తావు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించడంలో ఈవీఎంల సంరక్షణ కీలకమని కలెక్టర్




స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం గోదాంలో నిర్వహణ ఉండాలని, భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యన్ని సహించబోమని హెచ్చరించారు. ఈ తనిఖీలో ఎన్నికల విభాగం పర్యవేక్షకురాలు పంచపూల, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి



### ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా




**ఆదిలాబాద్, జనవరి 5 (ప్రభాత సమాచారం)**
రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు 2026లో భాగంగా సోమవారం రవాణా శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ కూడలిలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి కలెక్టర్ హీలియం బెలూన్‌ను గాలిలోకి ఎగురవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రమాదరహిత ప్రయాణాలు అందించాలనే లక్ష్యంతో రహదారి భద్రతపై వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. రోడ్డు భద్రత అనేది ఒక్క ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని స్పష్టం చేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనాలు నడిపే వారు సీట్‌బెల్ట్ వినియోగించాలని సూచించారు. డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రాణాపాయానికి దారి తీస్తుందని హెచ్చరించారు. ముఖ్యంగా తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు అప్పగించకూడదని, ఇది చట్టరీత్యా నేరమే కాకుండా ప్రమాదాలకు ప్రధాన కారణమవుతుందని అన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే హాట్‌స్పాట్‌లను గుర్తించి అక్కడ స్పీడ్ బ్రేకర్లు, సూచిక బోర్డులు ఏర్పాటు చేశామని తెలిపారు. వాహనదారుల భద్రత కోసమే నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్నామని, ప్రతి ఒక్కరు హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని సూచించారు. అనంతరం రోడ్డు భద్రత నియమాలపై ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ వద్ద కలెక్టర్, ఎస్పీ, అదనపు కలెక్టర్, అధికారులు ఫోటోలు దిగారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రత నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా రవాణా అధికారి శ్రీనివాస్, సీఐ సునీల్, ఇన్‌స్పెక్టర్లు హరీంద్ర కుమార్, ప్రదీప్, రవాణా, పోలీస్ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి



### ఆదిలాబాద్ జిల్లా అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి

**ఆదిలాబాద్, జనవరి 5 (ప్రభాత సమాచారం)**
ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించే అర్జీలను పరిశీలించి, క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పాల్గొని, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజావాణి ద్వారా వచ్చే ప్రతి దరఖాస్తు ప్రజల సమస్యలకు ప్రతిబింబమని, వాటిని నిర్లక్ష్యం చేయకుండా శాఖల వారీగా సమీక్షించి నిర్ణీత గడువులో పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, సామాజిక భద్రతా పెన్షన్లు, ఉపాధి హామీ పనులు, భూభారతి సమస్యలు తదితర అంశాలకు సంబంధించిన మొత్తం 103 అర్జీలు అందినట్లు తెలిపారు. ఆయా అర్జీలను సంబంధిత శాఖలకు వెంటనే పంపించి, సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రజలకు న్యాయం చేయడమే లక్ష్యంగా పనిచేయాలని, సమస్యల పరిష్కారంలో జాప్యం జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## వెనిజులాపై అమెరికా దాడిని ఖండిస్తూ నిరసన

**జన్నారం, జనవరి 5 (ప్రభాత సమాచారం)**
వెనిజులా దేశంపై అగ్రరాజ్యం అమెరికా దాడిని ఖండిస్తూ ప్రపంచ బందిపోటు లాగా అమెరికా వెనిజుల మీద అమానుషంగా పిలుచుకుపడి దురాక్రమణ చేయ దానికి తీవ్రంగా ఖండించారు. సీపీఐ(ఎం) అనుబంధ ప్రజా సంఘాల (వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం,సిఐటియు) ఆధ్వర్యంలో జన్నారం మండల పొనకల్ గ్రామ సుందరయ్య కాలనీలో నల్లజండాలతో నిరసన తెలుపనైనది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కనికారం అశోక్ మాట్లాడుతూ.. అమెరికా ప్రపంచవ్యాప్తంగా శాంతిని నాశనం చేస్తుందన్నారు. వెనుజులాలో ప్రజల చేత ఎన్నికైన నేత మధురోను అమెరికా నిర్బంధించటం అమానుషమని అన్నారు. ఇది ప్రజాస్వామ్యం పైన జాతీయ సార్వభౌమత్వం పైన అంతర్జాతీయ చట్టాల పైన జరిగిన తీవ్ర దాడిగా పరిగణించవలసి ఉందన్నారు. వెనిజులాలోని అపార చమురు నిల్వలు ఖనిజ సంపదను కబళించాలని అమెరికా కుట్రలో భాగమని ఇది పూర్తిగా సామ్రాజ్యవాద దోపిడీ చర్యఅని అని పేర్కొన్నారు. పలు దేశాలు అమెరికా చర్యను తీవ్రంగా ఖండించినాయి. మన భారత్ మౌనంగా ఉండకూడదు, అని మన ప్రధాని అమెరికా అక్రమ చర్యలను తక్షణమే ఖండించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జన్నారం మండల అధ్యక్షుడు కొండగుర్ల లింగన్న, సిఐటియు కన్వీనర్ అంబటి లక్ష్మణ్, సీనియర్ నాయకులు బుచ్చయ్య, నాయకులు జయ, భీంబాయి, ఓ. వనిత, స్వప్న, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

### కలెక్టర్‌కు న్యూఇయర్ శుభాకాంక్షలు తెలిపిన

## ప్రత్యేక పాఠశాల విద్యార్థులు

**ఆదిలాబాద్, జనవరి 5 (ప్రభాత సమాచారం)**
నూతన సంవత్సరం 2026 సందర్భంగా విజ్ఞాన్ ప్రత్యేక పాఠశాలకు చెందిన విద్యార్థులు, ఉపాధ్యాయుల బృందం జిల్లా కలెక్టర్ రాజర్షి షా కు సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్, చదువులో మరింత రాణిస్తూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణతో చదివి, సమాజానికి ఉపయోగపడే మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వం విద్యార్థులకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని పాఠశాల ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ ప్రత్యేక పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# సబ్ స్టేషన్ ఏర్పాటుకు స్థల పరిశీలన



**మంచిర్యాల, జనవరి 5 (ప్రభాత సమాచారం)**
వినియోగదారులకు ఎలాంటి అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్తు అందించేందుకు సబ్ స్టేషన్ ఏర్పాటు కొరకు స్థలాన్ని పరిశీలించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని హాజీపూర్ మండలం రాపల్లి ప్రాంతంలో సబ్ స్టేషన్ ఏర్పాటు కొరకు మండల తహసిల్దార్ శ్రీనివాస్ రావు దేశ్ పాండే తో కలిసి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అందజేసిన పోలీసులు

**వాంకిడి, జనవరి 5 (ప్రభాత సమాచారం)**
పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) పోర్టల్ ద్వారా ఆచూకీ కనుగొని సోమవారం బాధితుడికి అందజేసినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు. వాంకిడి మండలం గోయగాం గ్రామపంచాయతీ, మహాగాంకి గ్రామానికి చెందిన ఎస్.. లతీఫ్ వాంకిడి మార్కెట్ ప్రాంతంలో తన సెల్‌ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. అదే రోజు స్థానిక వాంకిడి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు సీఈఐఆర్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసి, సెల్‌ఫోన్ ఆచూకీని గుర్తించి స్వాధీనం చేసుకొని బాధితుడికి అప్పగించినట్లు ఎస్సై తెలిపారు. సెల్‌ఫోన్ పోతే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు.





### జిల్లా అధికారుల అసోసియేషన్

## కార్యాలయం ప్రారంభం

**ఆదిలాబాద్, జనవరి 5 (ప్రభాత సమాచారం)**

సోమవారం జిల్లా కేంద్రంలోని ఓల్డ్ మున్సిపల్ భవనంలో ఏర్పాటు చేసిన జిల్లా అధికారుల అసోసియేషన్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్యామల దేవి, రాజేశ్వర్, శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, జిల్లా అధికారులు మనోహర్, రవీందర్, సునీత కుమారి, మిల్కా, శ్రీనివాస్, రామారావు, గణేష్, జై సింగ్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏడున్నర తులాల బంగారం చోరీ



**ఆసిఫాబాద్, జనవరి 5 (ప్రభాత సమాచారం)**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో దొంగలు రెచ్చిపోతున్నారు. ఆదివారం రాత్రి కాగజ్ నగర్ పట్టణంలోని సర్కిల్క్ మార్కెట్ ఏరియాలో నివాసం ఉంటున్న బింగి మాధవి ఇంట్లో దొంగలు చోరీకి పాల్పడ్డారు. ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి.. ఇంటికి ఉన్న తాళాలు పగులగొట్టి ఇంట్లో చొరబడి దుండగులు బీరువాలో ఉన్న ఏడున్నర తులాల బంగారంతో పాటు కిలో వెండి అపహరించారు. ఉదయం మాధవి ఇంటికి వచ్చి చూసే సరికి బీరువా తీసి ఉంది. ఇంట్లోని సామగ్రి అంతా చిందరవందరగా పారేసి ఉండడంతో దొంగతనం జరిగినట్లు గ్రహించి బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. ఘటనా స్థలానికి చేరుకుని పోలీసులు విచారణ ప్రారంభించారు.

### నేడు బాల్ బ్యాడ్మింటన్

## జూనియర్స్ జట్ల ఎంపిక

**మంచిర్యాల, జనవరి 5 (ప్రభాత సమాచారం)**

రెబ్బెన మండలం గోలేటిలోని సింగరేణి పాఠశాల మైదానంలో ఈనెల 6న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ జూనియర్స్ బాలబాలికల జట్ల ఎంపిక పోటీలు ఉంటాయని ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు డా. కొత్తపల్లి శ్రీనివాస్ సోమవారం ప్రకటనలో తెలిపారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు బోనోఫైడ్ ధ్రువపత్రంతో హాజరుకావాలన్నారు. మరిన్ని వివరాలకు నంబర్ 9948629413కు సంప్రదించాలని తెలిపారు.

### అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్‌పై

## చర్యలు తీసుకోవాలి

**కాగజ్‌నగర్, జనవరి 5 (ప్రభాత సమాచారం)**

కాగజ్‌నగర్ ఇంఛార్జ్ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్‌పై చర్యలు తీసుకోవాలని ఎంసీపీఐయూ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఇంఛార్జ్‌గా బాధ్యతలు తీసుకొని 4 నెలలు గడుస్తున్న పేద ప్రజలకు సంబంధించి ఒక్క ఫైల్‌ని కూడా ముందుకు పంపించకపోవడం అనేది సిగ్గుచేటన్నారు.

# టెన్త్‌లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

**విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు**

**విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ**

**ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా**







**ఆదిలాబాద్, జనవరి 5 (ప్రభాత సమాచారం)**

విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. సోమవారం స్థానిక విద్యానగర్ ఎస్సి వసతి గృహంలో వాటర్ ప్లాంట్, గ్రీసర్‌లను ప్రారంభించి బ్లాంక్‌కెట్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చదువుపై శ్రద్ధ వహించి, పదవ తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించేలా ప్రోత్సహించాలని, నిరంతరం పర్యవేక్షంచాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. వసతి గృహాల్లో అవసరమైన సౌకర్యాలు కల్పించి, విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, భోజనంలో మెనూను అమలు చేస్తూ పౌష్టిక ఆహారం అందిస్తుందని, నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా గుణాత్మక విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడారంగంపై ఆసక్తి ఉన్న విద్యార్థులను ఆయా రంగాలలో ప్రోత్సహించి ఉన్నత స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దాలని తెలిపారు. ఈ కార్యక్రమాలలో అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, షెడ్యూలు కుల అభివద్ధి శాఖ అధికారిని బి. సునీత ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# డీఎంఎల్టీ పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్



**ఆదిలాబాద్, జనవరి 5 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్‌లోని రిమ్స్ ఆసుపత్రిలో జరుగుతున్న డీఎంఎల్టీ పరీక్ష కేంద్రాలను అదనపు కలెక్టర్ రాజేశ్వర్ సోమవారం పరిశీలించారు. అనంతరం పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఉమ్మడి జిల్లా నుంచి రాతపరీక్షలకు హాజరైన అభ్యర్థులతో మాట్లాడారు. వసతుల కల్పనపై ఆరా తీశారు. రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్ ఉన్నారు.

# 'పది'లో ఉత్తమ ఫలితాల సాధనకు కృషిచేయాలి

**కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్, ఇన్‌చార్జి డీఈవో దీపక్ తివారి**

**ఆసిఫాబాద్, జనవరి 5 (ప్రభాత సమాచారం)**

పదో తరగతి వార్షిక పరీక్షలో ఉత్తమ ఫలితాల సాధన దిశగా కృషి చేయాలని అదనపు కలెక్టర్, ఇన్‌చార్జి డీఈవో దీపక్ తివారి అధికారులకు సూచించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యాశా ఖాధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, ఈడబ్ల్యూఐడీసీ ఏఈలు, కేజీబీవీ ఎస్‌వోలతో విద్యా ప్రమాణా లు, వసతలకల్పన, ఇతర అంశాలపై సమీక్ష సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా దీపక్ తివారి మాట్లాడుతూ కేజీబీవీలో విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని, విద్యాప్రమాణాలు పాటించాలని తెలిపారు. కేజీబీవీలో అభివృద్ధి పను లను త్వరగా పూర్తిచే యాలన్నారు. వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాల సాధనదిశ గా కృషిచేయాలని, పాఠశాలల్లో పెండింగ్‌లో ఉన్న భవన నిర్మాణ పనులను, మరమ్మతు పనులను వేగవంతం చేయా లన్నారు. 10వ తరగతి వార్షిక పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని సూచించారు. తరగతిలో వెనబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, అదనపు తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు. సమావేశంలో విద్యాశాఖ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

**పాఠశాలల సందర్శన..**

బెజ్జూరు మండలం మర్తిడి గ్రామంలో ఓ ప్రైవేటు పాఠశాలను



సోమవారం అదనపు కలెక్టర్, ఇన్‌చార్జి డీఈవో దీపక్ తివారి సందర్శించారు. ఆయా పాఠశాలలో ఏడు తరగతులు కొనసాగుతుండగా పదవ తరగతి ఉన్నతీ కరణ కోసం యజమాన్యం దరఖాస్తు చేసుకోగా ఈ సందర్భంగా పాఠశాలను తనిఖీ చేశారు. ఎంఈవో సునీత, ప్రధానోపాధ్యాయుడు డేవిడ్, సర్పంచ్ మల్లేష్, ఏపీవో రాజన్న, సీఆర్‌పీలు శ్రీనివాస్, శ్రీవాణి పాల్గొన్నారు. కౌటాల మండలంలోని శ్యామ్‌మోడల్ పాఠశా లలోని వసతులను, రికార్డులను అదనపు కలెక్టర్, ఇన్‌చార్జి డీఈవో దీపక్ తివారి పరిశీలించారు. మండలంలోని బోదం పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి వసతులను, విద్యబోధన సామర్థ్యాలను, తరగతి గది, విద్యాబోదనను, విద్యార్థులను అడిగారు. ఎంపీడీవో ప్రసాద్, ఎంఈవో హనుమంతు, కార్యదర్శి సాయికుమార్ ఉన్నారు.



### మీ-సేవా కేంద్రాల నిర్వహణ

## పకడ్బందీగా చేపట్టాలి

**మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య**

**మంచిర్యాల, జనవరి 5 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని మీ-సేవా కేంద్రాల నిర్వాహకులు తమ కేంద్రాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ సునీల్‌లతో కలిసి మీసేవ కేంద్రాల నిర్వాహకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మీసేవ కేంద్రాలు ప్రభుత్వానికి, ప్రజలకు వారిధిగా ఉంటూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షమ అభివృద్ధి పథకాల కొరకు దరఖాస్తు చేసుకునేందుకు వేదికగా పని చేస్తున్నాయని, మీ సేవ కేంద్రాల నిర్వాహకులు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. మీసేవ నిర్వాహకులు తమ కేంద్రాల పని వేళలను ఖచ్చితంగా పాటించాలని, వివిధ సేవలకు సంబంధించి దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం నిర్దేశించిన ధరల పట్టికను ప్రతి మీ సేవ కేంద్రంలో ప్రజలకు కనిపించే విధంగా ప్రదర్శించాలని తెలిపారు. నిర్దేశిక రుసుముకు మించి వసూలు చేయకూడదని, దరఖాస్తు సమయంలో జాగ్రత్తలు వహించాలని తెలిపారు. ప్రతి మీ సేవ కేంద్రంలో హెల్ప్ లైన్ నెంబర్, సంబంధిత తహసిల్దార్ పేరు, మొబైల్ నెంబర్ తప్పనిసరిగా ప్రదర్శించాలని తెలిపారు. మీసేవ కేంద్రాల కాల పరిమితి ముగిసిన వారు మార్చి లోగా తమ అనుమతులను పునరుద్ధరించుకోవాలని తెలిపారు. మీసేవ కేంద్రం పొందిన వారు మాత్రమే కేంద్రాన్ని నిర్వహించాలని, వివిధ సేవల నిమిత్తం మీ సేవ కేంద్రానికి వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కనీస సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అర్హత గల ప్రతి రైతుకు గుర్తింపు సంఖ్య కేటాయించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ ప్రక్రియ నిర్వహించేందుకు మీ సేవా కేంద్రాలకు అవకాశం కల్పించడం జరిగిందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ఓట్ల జాబితాపై అఖిలపక్షం సమరం



- ధర్నాతో స్తంభించిన తెలంగాణ చౌరస్తా
- అధికారుల తీరుపై ఎంపీ గొడం నగేష్ ఆగ్రహం
- తప్పులను సరిచేయకపోతే మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరిక
- మున్సిపల్ కమిషనర్‌ను నిలదీసిన నాయకులు

**ఖానాపూర్, జనవరి 5 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికల కోసం సిద్ధప డుతున్న వేళ నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపాలిటీలో ఓటర్ లిస్టులో అవకతవకలు ఉన్నాయంటూ స్థానిక అఖిల పక్షం నాయకులు ఆందోళన ఉధృతం చేశారు. అధికారులు ఎన్ని కల నియమావళి ప్రకారం ఓటర్ లిస్టు ప్రదర్శించిన ప్పటి నుంచి స్థానికంగా ఓటర్ లిస్టులో గందరగోళం, అవక తవకలు ఉన్నాయంటూ పలువురు పార్టీలు నాయకులు ఆందోళన, నిరసన వ్యక్తం చేస్తూ వస్తున్నారు. ఈ నేపథ్యం లో అధికారులు సోమవారం అఖిలపక్షం పార్టీల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పలు సందేహాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఒకే కుటుంబం ఓట్లు నాలుగు వార్డులలో నమోదు, దాంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న గ్రామపంచాయతీ ఓటర్లు ప్రస్తుతం మున్సిపాలిటీలో కూడా నమోదైనట్లు ఆరోపించారు. ఆధార్ కార్డుకు, ఇంటి నెంబర్‌కు పొంతన లేకుండా పలు ఓట్లు నమోదు అయినట్లు నాయకులు ఆరోపించారు. ఓటర్ లిస్టు సవరించి కాలనీలా హద్దులు ఏర్పాటు చేయాలని గతంలో గ్రామపంచాయతీ గా ఉన్నప్పుడు 18 వార్డులు కాగా ప్రస్తుతం మున్సిపాలిటీలో 12 వార్డులు చేయడంతో ఇంటి నెంబర్ ప్రకారం ఓట్లు ఏ వార్డు లోకి వస్తాయో అధికారులు నిర్ధారించాల్సి ఉండగా అధికా రుల తీవ్ర నిర్లక్ష్యంతో ఓటర్లు గందరగోళం అయి ఏ బూతు లో ఓటు వేయాలో తెలియక సతమతమయ్యే అవకాశం ఉం దని, దాంతోపాటు డబుల్ బెడ్ రూమ్ కాలనీలో పట్టణం లోని 12 వార్డుల కుటుంబాలు ఉంటాయని వారు ఏ వైపు ఓటు వేయాలో అర్థం కాక కాలనీ అభివృద్ధి కోసం 12 మంది కౌన్సిలర్ల వద్దకు వెళ్లాల్సి ఉంటుందని, అలా కాకుండా ప్రత్యేకంగా ఒక వార్డు కేటాయించాలని అలా చేయక పోవడం అధికారుల నిర్లక్ష్యమని ఆరోపించారు. ఈ నేపథ్యంలో నాయకులు అధికారుల సమాధానంతో తృప్తి చెందక పట్టణంలోని తెలంగాణ చౌక వద్ద నిరసన రాస్తారోకో చేపట్టారు. వెంటనే ఓటర్ లిస్టులో సవరణలు చేయకపోతే ఎన్నికల కమిషన్కు ఫిర్యాదు చేస్తూ, లేని పక్షంలో ఎన్నికలు బహిష్కరిస్తామని భీష్మించుకున్నారు. దీంతో మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ కల్పించుకొని ఖచ్చితంగా లిస్టులు సవరిస్తామని తప్పులు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన సర్ది చెప్పారు .కాగా నాయకులు కలెక్టర్ రావాలని నాయకులు పట్టు పట్టారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు అంకం మహేందర్, మాజీ సర్పంచ్ ఆకుల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ కొండాడి గంగారావు, నంది రామయ్య, నాయిని సంతోష్, ఎనగందుల నారాయణ తదితరులు ఉన్నారు.

**ఓటర్ లిస్టు సరి చేయాలి లేదంటే ఆందోళన ఉధృతం..**

ఖానాపూర్‌లో అఖిలపక్షం నాయకులు ఆందోళన చేపట్టిన నేపథ్యంలో సమాచారం తెలుసుకున్న ఆదిలాబాద్ ఎంపీ నగేష్ ఆందోళన స్థలానికి చేరుకున్నారు. మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ వివరాలు అడిగి తెలుసుకుని వెంటనే ఓటర్ లిస్టు అవకతవకలు సరిచేయాలని లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఎన్నికల కోడ్ రాకముందే సవరించి ఎన్నికలు సజావుగా సాగేలా చూడాలని ఎంపీ ఆదేశించారు.

# ప్రభుత్వ పథకాలను వేగంగా అమలు చేయాలి

- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్, జనవరి 5 (ప్రభాత సమాచారం)**

ప్రజల సంక్షమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షమ పథకాలు వేగంగా ప్రజలకు అందేటట్లు జిల్లా అధికారులు కష్టపడాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో సంక్షమ పథకాలపై సమీక్ష నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వెంట వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికా రులు ఇండ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసేలా కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ వసతి గృహాలను ప్రత్యేక అధికారులు తనిఖీలు చేస్తూ ఉండాలని తెలిపారు. పిల్లలకు వసతి గృహాల్లో కల్పిస్తున్న వసతులు, తదితర వివరాలు అన్నింటినీ ప్రత్యేకంగా రూపొందించిన యాప్ లలో తప్పనిసరిగా పొందుపరచాలని సూచించారు. జిల్లాలో యూరియా పంపిణీలో రైతులకు ఎటువంటి ఇబ్బందికి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని వివరించారు. గోదావరి పుష్కరాలకు సంబంధించిన పుష్కర ఘాట్ల ఏర్పాట్ల గురించి, తహశీల్దార్లు నిర్దేశించిన ప్రొఫార్మాలో వివరాలు వెంటనే అందించాలని తెలిపారు. అనంతరం ఎస్సీ విద్యార్థులకు అందించే ఉపకారవేతనాలకు సంబంధించి, కలెక్టర్ అధికారులతో కలిసి గోడ ప్రతులను ఆవిష్కరించారు. ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. నిర్మల్ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో దీర్ఘకాలిక వ్యాధులైన తల సేమియా ఎమోసోఫి సెల్లో సెల్ రోగాలతో బాధపడుతున్న బాధితులకు నిర్మల్ జిల్లాలో సదుపాయాలు కల్పించాలని కోరుతూ తల సేమియా బాధితుల సంఘం జిల్లా కలెక్టర్ ను కలిసి విన్నవించింది. సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.నిర్మల్ జిల్లాలో 200 మంది బాధితులు తమ పిల్లలను కోసం ఆసుపత్రుల చుట్టూ తిరగడం వల్ల ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే దీనిపై రిపోర్ట్ ఇవ్వాలని సదుపాయాలు కల్పించాలని జిల్లా వైద్యాధికారి రాజేందర్‌ను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బాధితుల సంఘం మన్సూర్ అహ్మద్ బాధితులు పాల్గొంటున్నారు.



## మున్సిపల్ ఎన్నికలకు

# ఏర్పాట్లు పూర్తిచేయాలి

### కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్, జనవరి 5 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే అధికారులను ఆదేశాంచారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ దీపక్ తివారి, సబ్ కలెక్టర్ శ్రద్ధశుక్లా, ఆర్డీవో లోకేశ్వర్‌రావులతో కలిసి ఆసిఫాబా ద్, కాగజ్‌నగర్ మున్సిపల్ కమిషనర్లు, వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లతో మున్సిపల్ ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, కేం ద్రాల్లో ఏర్పాట్లు, మున్సిపల్ పరిధిలోని ఇంటి పన్ను వసూలు అంశాలపై సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నిక నిర్వహణలో భాగంగా ఈ నెల 8వ తేదీ వరకు ఓటరు జాబితాపై అభ్యంతరాలు స్వీకరించి పరిష్కరించాలని సూ చించారు. ఒకే కుటుంబంలోని ఓటర్లు ఒకే వార్డు లో ఉండే విధంగా చర్య లు తీసుకోవాలని, ఆసిఫాబా ద్‌లో 20, కాగజ్‌నగర్‌లో 30 వార్డులకు గాను పోలింగ్ కేంద్రాల్లో వసతుల కల్పనకు అవసరమైన అన్ని ఏర్పా ట్లు చేయాలని తెలిపారు. మున్సిపాలిటీలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధిం చిన ఇంటి పన్ను, ఇతర పన్నులు వందశాతం వసూలు చేయాలని ఆదే శించారు. అన్ని వార్డుల్లో పారిశుధ్య నిర్వహణ పకడ్బం దీగా చేపట్టి ఎప్పటి కప్పుడు పర్యవేక్షంచాలని తెలిపారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు గజానన్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీలో చేరిన నాయకులు

**ఖానాపూర్, జనవరి 5 (ప్రభాత సమాచారం)**

దేశాన్ని అభివృద్ధి చేసే శక్తి ఒక బీజేపీ ప్రభుత్వానికి ఉందని ఆదిలాబాద్ ఎంపీ జీ.నగేష్ అన్నారు. సోమ వారం ఖానాపూర్ మండలంలో ఆయన విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పలువురు ఆయన సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలి పించాలన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ అధ్యక్షుడు రితేష్ రాథోడ్, తదితరలు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను క్షత్రస్థాయిలో పరిశీలించాలి

### కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్, జనవరి 5 (ప్రభాత సమాచారం)**

ప్రజావా ణిలో అందిన దరఖాస్తులను క్షత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అధికారులను ఆదేశిం చారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమా వేశ మందిరంలో అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీవో లోకేశ్వర్ రావుతో కలిసి అర్జీదా రుల నుంచి దరఖాస్తుల ను సోమవారం స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును క్షత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించే దిశగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, దరఖాస్తుదారులకు భరోసా కల్పిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఇటీవల జరిగి న డైట్ టెండర్లలో అవకతవకలకు చోటు చేసుకున్నా యని, స్థానికులకు కాకుండా వేరే జిల్లాల వారికి టెండర్ ఇచ్చారని వెంటనే టెండర్ రద్దు చేయాలని ఆదివాసీ ప్రజా సంఘాల నాయకులు యావరావు, దినకర్, కార్తీక్‌లు అర్జీ సమర్పించారు.






# నాగోబా జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు

- త్వరలో జిల్లాకు సీఎం రేవంత్ రాక
- 13లోగా జాతర ఏర్పాట్లు పూర్తి చేయాలి
- నాగోబా జాతరపై సీఎంవో ప్రత్యేక నిఘా
- జాతర ఏర్పాట్లకు నిధుల కొరత లేదు
- నాగోబా జాతర పనుల్లో జాప్యం వద్దు
- అధికారుల సమన్వయంతో పని చేయాలి
- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఇంద్రవెల్లి, జనవరి 5 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్‌లోని చారిత్రక నాగోబా దేవాలయంలో ఈ నెల 18 నుంచి 25 వరకు నిర్వహించనున్న నాగోబా జాతరకు పటిష్టమైన ఏర్పాట్లు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ రాజార్షి షా తెలిపారు. సోమవారం నాగోబా దేవాలయాన్ని జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి యువరాజ్ మర్మాట్ లు కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాగోబా జాతర, దర్బార్ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఈ నెల 18 నుంచి 25 వరకు నాగోబా జాతర నిర్వహించనున్న నేపథ్యంలో, నాగోబా ఆలయంలో జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీఓ లకు ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రిక అందజేసి అధికారికంగా ఆహ్వానించారు.

**రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది..**

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా లక్షలాది మంది భక్తులు నాగోబా జాతరకు తరలివస్తారని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తోందని తెలిపారు. గతంలో మంజూరైన తాత్కాలిక, శాశ్వత నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయడానికి ప్రభుత్వం నుంచి నిధులు విడుదలైనట్లు




చెప్పారు. జాతర ప్రారంభానికి ముందే అన్ని పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నాగోబా జాతరలో శాశ్వతంగా ఏర్పాటు చేసే మౌలిక సదుపాయాల నిర్మాణాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని కలెక్టర్ తెలిపారు.

**ట్రాఫిక్ నియంత్రణకు ముందస్తు చర్యలు...**

తాత్కాలికంగా భక్తులకు అవసరమైన ఏర్పాట్లు, అలాగే శాశ్వత నిర్మాణ పనుల కోసం విడుదలైన నిధులను సకాలంలో, లక్ష్యలకు అనుగుణంగా వినియోగించి పనులను వేగవంతం చేయాలని సూచించారు. నాగోబా జాతర ఏర్పాట్లు, భక్తుల మౌలిక సదుపాయాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం పర్యవేక్షణ కొనసాగుతోందని పేర్కొన్నారు. జాతరకు వచ్చే భక్తుల కోసం తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ సరఫరా, తాత్కాలిక మరుగుదొడ్లు, విశ్రాంతి కేంద్రాలు పటిష్టంగా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. జాతర ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణకు ముందస్తు చర్యలు తీసుకోవాలనిఆదేశించారు.

**వివిధ శాఖల అధికారుల సమన్వయంతో...?**

ఐటిడిఏ, పోలీస్, వైద్యారోగ్య శాఖ, ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జాతరను విజయవంతం చేయాలని స్పష్టం చేశారు. ఈ నెల 18న మహాపూజ, 22న దర్బార్ నిర్వహణ నేపథ్యంలో జాతర ప్రాగణం, దర్బార్ హాల్, గోవాడ్, కనేరు ప్రాంతాలను కలెక్టర్, పీఓ పరిశలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఇందులో ఐటిడిఎ పీఓ యువరాజ్ మర్మాట్ నాగోబా ఆలయ పీఠాధిపతి మెస్రం వెంకట్ రావు, మెస్రం తుకారాం, సర్పంచ్ మెస్రం ఆలయ చైర్మన్ ఆనంద్రావ్ శేకు, పూజారి, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






### ఈనెల 10 నుంచి టెక్నికల్
## సిర్టిఫికేట్ కోర్సు పరీక్ష

**మంచిర్యాల, జనవరి 5 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో 2025- 26 సంవత్సరానికి టెక్నికల్ సర్టిఫిట్ కోర్సుకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 10 నుంచి 13వ తేదీ వరకు పరీక్ష నిర్వహించనున్నట్లు మంచిర్యాల డీఈవో యాదయ్య తెలిపారు. జనవరి 10 నుంచి 13 వరకు డ్రాయింగ్, 10న టైలరింగ్, ఎంబ్రాయిడరీ, జనవరి 10, 11వ తేదీల్లో హయ్యర్ గ్రేడ్ పరీక్ష జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

## రైతులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

**కుభీర్, జనవరి 5 (ప్రభాత సమాచారం)**

కుబీర్ మండలం పార్డీ(కే) గ్రామపంచాయతీ కార్యాలయంలో రైతులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈవో నారాయణ మాట్లాడుతూ.. రైతులంతా రిజిస్ట్రేషన్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆధార్ కార్డు, పట్టా పాస్‌బుక్, మొబైల్ ఫోన్‌తో హాజరైతే వివరాలు నమోదు చేసి రిజిస్ట్రేషన్ చేస్తామని తెలిపారు. పథకాల లబ్ధి పొందేందుకు కీలకమని ఆయన పేర్కొన్నారు.

## కలెక్టర్, పీవో నాగోబా జాతరకు ఆహ్వానం

**ఉట్నూర్, జనవరి 5 (ప్రభాత సమాచారం)**

ఈనెల 18 నుంచి 25 వరకు నాగోబా జాతర నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం నాగోబా ఆలయంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఐటీడీఏ పీఓ యువరాజ్ మర్మాట్‌లకు ఆలయ కమిటి సభ్యులు ఆహ్వాన పత్రిక అందజేసి ఆహ్వానించారు.

# మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటాలి

### ఆదిలాబాద్ ఎంపీ గొడం నగేష్



**ఖానాపూర్, జనవరి 5 (ప్రభాత సమాచారం)**

రానున్న మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ సత్తా చాటి సీట్లు కైవసం చేసుకోవాలని ఆదిలాబాద్ ఎంపీ గెడం నగేష్ అన్నారు. సోమవారం నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలో పర్యటించారు. ఈ మేరకు ఇటీవల సర్పంచ్ ఎన్నికల్లో సత్తా చాటిన బిజెపి సర్పంచులను వార్డు సభ్యులను ఆయన సన్మానించారు. రాజురా, రంగపేట, బీర్ నంది, తదితర గ్రామాల్లో ఆయన పర్యటించారు. అనంతరం ఎంపీని ఖానాపూర్ సాయిబాబా ఆలయంలో ఆలయ కమిటీ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు రితీష్ రాథోడ్ ,ఆలయ కమిటీ చైర్మన్ కొక్కుల ప్రదీప్, బిజెపి మండల అధ్యక్షులు అంకం మహేందర్, రాష్ట్ర నాయకులు ఆకుల శ్రీనివాస్, నాయకులు నాయిని సంతోష్, అనిల్ రావు ,రాజేందర్ పాల్గొన్నారు.


# చైనా మాంజాను వాడితే చర్యలు

### కవ్వాల టైగర్ రిజర్వ్ జన్నారం ఎఫ్‌డీవో రామ్మోహన్



**జన్నారం, జనవరి 5 (ప్రభాత సమాచారం)**

గాలిపటాలు ఎగురవేసే సమయంలో నిషేధిత చైనా మాంజాను వాడితే కఠిన చర్యలు తప్పవని కవ్వాల టైగర్ రిజర్వ్ జన్నారం ఎఫ్‌డీవో రామ్మోహన్ హెచ్చరించారు. సోమవారం ఆయన విలేకరులతో ఆయన మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలిగించే చైనా మాంజాను ప్రభుత్వం నిషేధించిందన్నారు. చైనా మాంజాను గాలిపటాల ఎగురవేతలో వినియోగించడంతో ధారం చుట్టుకొని పక్షులు చనిపోయిన సంఘటనలు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం శీతాకాలం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి పక్షులు వలస వచ్చే అవకాశం ముందని దీంతో చైనా మాంజా వాటికి హాని తలపెట్టే ప్రమాదముందన్నారు. ప్రజలకు, వణ్య ప్రాణులకు తీవ్ర హాని కలిగించే చైనా మాంజాను తయారు చేసిన, విక్రయించినా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.



## కేయూ బ్యాట్మింటన్ కెప్టెన్‌గా మిమ్స్ విద్యార్థి

**మంచిర్యాల, జనవరి 5 (ప్రభాత సమాచారం)**


ఏపీలోని రాజమండ్రిలో గన్ని సుబ్బలక్ష్మ యూనివర్సిటీ ఈ నెల 6వ తేదీ నుంచి నాలుగు రోజుల పాటు జరిగే సౌత్ జోన్ బ్యాట్మింటన్ పోటీలకు కాకతీయ యూనివర్సిటీ నుంచి పాల్గొనే బ్యాట్మింటన్ జట్టు కెప్టెన్‌గా మంచిర్యాల పట్టణంలోని మిమ్స్ కళాశాల విద్యార్థిని ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఉపేందర్ రెడ్డి సోమవారం తెలిపారు. కళాశాలలో బీకాం మూడో సంవత్సరం చదువుతున్న అశ్విత కాకతీయ యూనివర్సిటీ జట్టుకు కెప్టెన్‌గా ఎంపికైందని, కాకతీయ యూనివర్సిటీ జట్టుకు వరుసగా మూడవ సారి అశ్విత ఎంపికైందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినిని కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ రాజు, వైస్ ప్రిన్సిపాల్ శ్రీధర్ రావు, డైరెక్టర్ విజయ్ కుమార్, నూనె శ్రీనివాస్, అధ్యాపక బృందం అభినందించారు.



# డెకాయిట్ రిలీజ్ డేట్ ఫిక్స్..

టాలెంటెడ్ హీరో అడివి శేష్ చేతిలో ప్రస్తుతం రెండు క్రేజీ ప్రాజెక్టులున్నాయి. వాటిలో ఒకటి డెకాయిట్ కాగా మరోటి గూఢచారి2. ఈ రెండు సినిమాల షూటింగ్ లో బిజీబిజీగా ఉన్నారు శేష్. అయితే ఈ రెండింటిలో ముందుగా ప్రేక్షకుల ముందుకు రానున్న సినిమా డెకాయిట్. షానియల్ డియో దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా రొమాంటిక్ రివెంజ్ డ్రామాగా రూపొందుతుంది.ఈ సినిమాలో అడివి శేష్ సరసన మృణాల్ ఠాకూర్ హీరోయిన్ గా నటిస్తున్నారు. రీసెంట్ గా డెకాయిట్ నుంచి రిలీజైన టీజర్ కు ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ రావడంతో సినిమాపై అంచనాలు బాగా పెరిగాయి. వాస్తవానికి ఈ సినిమా డిసెంబర్ లోనే రిలీజవాల్సింది కానీ షూటింగ్ లేటవడం వల్ల ఈ సినిమా వాయిదా పడి మార్చి 19కు పోస్ట్ పోన్ అయింది.అయితే డెకాయిట్ గురించి మూవీలో హీరోయిన్ గా నటిస్తున్న మృణాల్ ఠాకూర్ ఓ ఇంట్రెస్టింగ్ అప్డేట్ ను షేర్ చేసి వార్తల్లో నిలిచారు. డెకాయిట్ లాస్ట్ షెడ్యూల్ ను పూర్తి చేయడానికి తాను హైదరాబాద్ వెళ్తున్నట్టు మృణాల్ తన ఇన్‌స్టా స్టోరీలో వెల్లడించారు. మృణాల్ అప్డేట్ తో డెకాయిట్ షూటింగ్ దాదాపు ఆఖరి దశకు చేరుకున్నట్టు తెలుస్తోంది.అయితే ఈ సినిమాలో ముందుగా హీరోయిన్ గా శృతి హాసన్ ను తీసుకుని కొంత భాగం షూటింగ్ కూడా అయ్యాక ఆమె ఈ సినిమా నుంచి తప్పుకోవడంతో ఆ ప్లేస్ లో మృణాల్ ను రీప్లేస్ చేశారు మేకర్స్. కాగా డెకాయిట్ మూవీతో అనురాగ్ కశ్యప్ టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇస్తుండగా, ఈ సినిమాలో ప్రకాష్ రాజ్ ఓ కీలక పాత్రలో నటించనున్నారు. తెలుగు, హిందీ భాషల్లో ఒకేసారి రూపొందుతున్న ఈ సినిమాను సుప్రియ యార్లగడ్డ, సునీల్ నారంగ్ నిర్మిస్తున్నారు.

# భర్త మహాశయులకు విజ్ఞప్తి..



మాస్ మహారాజా రవితేజ నటిస్తున్న లేటెస్ట్ చిత్రం 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' అభిమానుల్లో ఇప్పటికే మంచి హైప్‌ను తెచ్చుకుంది. ఈ చిత్ర టీజర్‌లో రవితేజ చుట్టూ తిరిగే సరదా లవ్ ట్రైయాంగిల్ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. రవితేజ భార్యగా డింపుల్ హయాతి, ప్రేయసిగా ఆషిక రంగనాథ్ కనిపిస్తూ నవ్వులు పూయించారు. భీమ్స్ సిసిరోలియో అందించిన సంగీతం సినిమాపై అంచనాలు పెంచగా, మూడో పాట 'వామ్మో వాయ్యో' సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.ఈ సినిమాకు సంబంధించిన థియేట్రికల్ ట్రైలర్‌ను జనవరి 7న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. దీనికి సంబంధించి ఓ కలర్‌ఫుల్ పోస్టర్‌తో ట్రైలర్ రిలీజ్ డేట్‌ను వెల్లడించారు. కిషోర్ తిరుమల దర్శకత్వంలో, ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ చిత్రం పక్కా ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా ప్రేక్షకులను అలరించనుంది.'భర్త మహాశయులకు విజ్ఞప్తి ) భోగి పండుగ రోజు, జనవరి 13న థియేటర్లలో విడుదల కానుంది. క్లాసిక్ కామెడీ, రొమాన్స్, ఎంటర్టైన్మెంట్ కలయికతో రవితేజ తన స్ట్రాంగ్ జోన్‌లో తిరిగి వస్తుండటంతో, ఈ సంక్రాంతికి ఇది ప్రేక్షకులకు మంచి వినోదాన్ని అందించనుందని సినీ సర్కిల్స్‌లో అంచనాలు ఏర్పడ్డాయి.

# క్రేజీ సీక్వెల్‌లో రష్మిక..



గతేడాది 'ఛావా', 'కుబేర', 'థమ్మా' 'ది గర్ల్‌ఫ్రెండ్' లాంటి చిత్రాలతో మంచి విజయాల్ని తన ఖాతాలో వేసుకుంది అందాల తార రష్మిక. ఇప్పుడామె కొత్త ఏడాదిలో మెరుపులకు రంగం సిద్ధం చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. బాలీవుడ్ కథానాయకుడు షాహిద్ కపూర్, రష్మిక, కృతి సనన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'కాక్‌టెయిల్ 2'. హోమి అదజానియా దర్శకత్వం వహిస్తున్నారు. ఈ రొమాంటిక్ కామెడీ డ్రామాను సెప్టెంబరులో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. "హిందీ ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకున్న 'కాక్‌టెయిల్'కు సీక్వెల్‌గా వస్తోన్న ఈ సినిమాను మునుపటి చిత్రం కన్నా ప్రత్యేకంగా తీర్చిదిద్దాలని నిర్ణయించుకుంది చిత్రబృందం. ఇప్పటికే చిత్రీకరణ చివరి దశకు వచ్చేసింది. నిర్మాణానంతర పనుల్ని శరవేగంగా పూర్తి చేసి ద్వితీయార్ధంలో థియేటర్లలోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. త్వరలో ఈ చిత్రానికి సంబంధించిన అధికారిక ప్రకటన రానుంద"ని చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి. మడాక్ ఫిల్మ్స్ నిర్మిస్తుంది.



# రాజాసాబ్‌లో వాళ్లిద్దరే మెయిన్!

డార్లింగ్ ప్రభాస్ కథానాయకుడిగా మారుతి దర్శకత్వంలో తెరకెకెక్కిన 'ది రాజాసాబ్' రిలీజ్ కౌంట్ డౌన్ మొదలైంది. మరో నాలుగు రోజుల్లో సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. చేతిలో ఉన్న ఈ కొద్ది సమయాన్ని టీమ్ ఏ మాత్రం మిస్ చేయడం లేదు. వీలైనంత సినిమాని జనాల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. పాన్ ఇండి యాలో సినిమాలో భారీ ఎత్తున రిలీజ్ అవ్వడంతో? అందుకు తగ్గ పబ్లిసిటీ ప్రణాళికతో ముందుకెళ్తున్నారు. హారర్ థ్రిల్లర్ లో డార్లింగ్ ఎలా అలరిస్తాడు? ఎంతగా నవ్విస్తాడు మెప్పిస్తాడు? కవ్విస్తాడు? అంటూ ఒకటే క్యూరియాసిటీ నెలకొంది.అలాగే సినిమాలో ముగ్గురు హీరోయిన్లు నటించడం అంతే ఆసక్తికరం. ముగ్గురు హీరోయిన్లతో ప్రభాస్ నటించడం అన్నది ఇదే తొలిసారి. గతంలో ఇద్దరు భామల ముద్దుల ప్రియుడిగా చాలా సినిమాలు చేసాడు. కానీ ముగ్గురు భామల మధ్యలో నలిగిపోయే క్యారెక్టర్ పోషించడం ఇదే తొలిసారి. నిధి అగర్వాల్..మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ లు హీరోయిన్లుగా నటిస్తున్నారు. వాస్తవానికి ఇందులో ఇద్దరు హీరోయిన్లు కావాలని డార్లింగ్ మారుతిని రిక్వెస్ట్ చేయగా, ఇద్దరు కాదు..ముగ్గురును పెడదాం అంటూ రిద్ధి కుమార్ ని కూడా తీసుకొచ్చాడు.మరి కథలో ప్రధానంగా హైలైట్ అయ్యే హీరోయిన్లు ఎవరు? అంటే నిధి అగర్వాల్, మాళవికలుగా మారుతి కన్ఫమ్ చేసాడు. నిన్నమొన్నటి వరకూ హీరోయిన్ల ముగ్గురు పాత్రలు సమానంగా ఉంటాయని చర్చ జరిగింది. కానీ మారుతి క్లారిటీతో? ఇద్దరి భామలకే ఆ ఛాన్స్ అని తేలిపోయింది. మరి రిద్ధీ కుమార్ సంగతేంటి? అంటే ఆమెను కొన్ని సన్నివేశాలకే పరిమితం చేసినట్లు మారుతి మాటల్లో స్పష్టమవుతుంది. సినిమాలో తనది ఓ కీలక పాత్ర మాత్ర మేనన్నాడు. మరి ప్రత్యేకంగా ఆమెను ఎంపిక చేసుకోవడానికి గల కారణాలు ఏంటి? అంటే? రిద్ధీ కుమార్ లో ఫ్యూచర్ స్టార్ ని చూసి మారుతి ఎంపిక చేసినట్లు తెలిపాడు.వాస్తవానికి రిద్ధీ కుమార్ తెలుగులో నటించింది రెండు సినిమాల్లోనే. `లవర్`,`అనగనగా ఓ ప్రేమ కథ`లో హీరోయిన్ గా నటించింది. ఆ తర్వాత 'రాధేశ్యామ్' లో కీలక పాత్రలో కనిపించింది.

# భగవంత్ కేసరి' మూవీ ట్రెండింగ్



దళపతి విజయ్ కథానాయకుడిగా నటించిన భారీ యాక్షన్ డ్రామా `జన నాయకుడు`. తమిళంతో పాటు తెలుగు, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో భారీ స్థాయిలో రిలీజ్ కాబోతోంది. ఇప్పటికే ప్రమోషన్స్ భారీ స్థాయిలో ప్రారంభించారు. జనవరి 9న భారీగా రిలీజ్ కాబోతోంది. హీరో విజయ్ రాజకీయాల్లోకి ప్రవేశించిన అనంతరం విడుదలవుతున్న సినిమా కావడం, విజయ్ చివరి సినిమా కావడంతో `జన నాయకుడు` హాట్ టాపిక్‌గా మారింది. ఇదిలా ఉంటే ఈ సినిమా రిలీజ్ టైమ్ దగ్గరపడుతున్న నేపథ్యంలో బాలయ్య సినిమా ప్రస్తుతం ఓటీటీ ప్లాట్ ఫామ్‌లో టాప్‌లో ట్రెండ్ అవుతుండటం ఆసక్తిని రేకెత్తిస్తోంది.అనిల్ రావిపూడి డైరెక్షన్‌లో నందమూరి బాలకృష్ణ నటించిన మూవీ ఇది. 2023లో విడుదలై బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. తొలి సారి బాలయ్య తన వయసుకు తగ్గ పాత్రలో నటించడం, క్యారెక్టర్ పవర్‌ఫుల్‌గా సాగడంతో ఫ్యాన్స్ ఎంజాయ్‌చేశారు. బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించారు. రెండేళ్ల క్రితం విడుదలైన ఈ మూవీ ఇప్పుడు ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ అమెజాన్‌ప్రైమ్ వీడియోలో టాప్‌లో ట్రెండ్ అవుతుండటం చర్చనీయాంశంగా మారింది. కారణం విజయ్ `జన నాయకుడు`.విజయ్ నటించిన చివరి సినిమా ఇది. ఈ మూవీ బాలయ్య 'భగవంత్ కేసరి'కి రీమేక్ అని గత కొన్ని రోజులుగా వార్తలు షికారు చేసిన విషయం తెలిసిందే. దీనిపై రెండు చిత్రాలకు సంబంధించిన దర్శకులు ఒకే విధంగా స్పందించి సస్పెన్స్‌కు తెరదించకపోవడంతో ఆ ప్రచారం కంటిన్యూ అవుతూ వచ్చింది. అయితే సినిమా రిలీజ్ నేపథ్యంలో విడుదల చేసిన ట్రైలర్ `జన నాయకుడు` పక్కాగా తెలుగు హిట్ ఫిల్మ్ `భగవంత్ కేసరి` రీమేక్ అంటూ క్లారిటీ ఇచ్చేసింది.దీంతో ప్రేక్షకులు రెండు సినిమాల మధ్య ఉన్న పోలికలని నిశితంగా పరిశీలిస్తున్నారు. కొంత మంది ఎలాంటి మార్పులు చేయకుండా కాపీ చేశారని కామెంట్‌లు చేస్తుంటే మరి కొంత మంది మాత్రం కొన్ని మార్పులు చేసినప్పటికీ రెండు సినిమాల మధ్య ఎలాంటి వ్యత్యాసం కనిపించడం లేదంటున్‌ఆరు. అయితే బాలయ్య క్యారెక్టర్‌ని మలిచిన తీరు, ఆ స్వాగ్ మాత్రం ఇందులో మిస్ అయిందని, ఆ విషయంలో `జన నాయకుడు` వెనకబడ్డాడని సోషల్ మీడియా వేదికగా సెటైర్లు వేస్తున్నారు.



# 'శున'కాలు పీకుతున్నాయ్

## వీధి కుక్కలతో ప్రజలు బెంబేలు

- రెచ్చిపోతున్న వీధికుక్కలు..
- రోజుకో చోట కుక్కల దాడులు
- చిన్నారులను చిదిమేస్తున్న పట్టించుకోని యంత్రాంగం
- బైంసా పట్టణంలో వీధి కుక్కలతో ప్రజల బెంబేలు..
- ఒకే కుక్క 30 మందిపై దాడి
- కంటపడిన వారందరినీ వేటాడుతూ తీవ్రంగా గాయర్చిన వైనం
- ప్రాణభయంతో పరుగులు తీసిన బాధితులు
- బాధితులతో కిక్కిరిసిన ఏరియా ఆస్పత్రి..
- హాహాకారాలతో మిన్నంటిన రోదనలు
- అధికారుల తీరుపై నగర ప్రజల ఆగ్రహం





■ ప్రభాత సమాచారం, ముథోల్

వీధి కుక్కలు సింహాలుగా మారి దాడులు చేస్తున్నాయి. ఇంటికి కాపలా వుండే విశ్వాస జంతువుగా ఎంతో ప్రేమగా చూసే కుక్కలు వికృతంగా దాడులు చేస్తున్నాయి. పెంపుడు కుక్కలు, వీధి కుక్కలు ప్రాణాలు తీసే క్రూర జంతువులుగా మారాయి. దారి వెంట నడవాలంటే పిల్లలు, పెద్దలు జంకుతున్నారు. రోడ్డు మీద ఎవరైనా కనపడితే చాలు కుక్కలు మీదపడి దాడి చేస్తున్నాయి. పట్టణాల్లో, పల్లెల్లో వీధికుక్కలు రెచ్చిపోతున్నాయి. ప్రాణాంతకంగా మారుతున్న వీధికుక్కల దాడులపై అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదు. బైంసా పట్టణంలో సోమవారం ఓ శునకం బీభత్సం సృష్టించింది.. బట్టిగల్లి, కద్ద హోటల్, బస్టాండ్ ఏరియా లాంటి తదితర ప్రాంతాల్లో 30మందికిపై కుక్కలు దాడి చేశాయి. దీంతో బైంసా ఏరియా ఆసుపత్రి మొత్తం కుక్క కాటుకు గురైన బాధితులతో నిండిపోయింది. అయితే నిమిష నిమిషానికి బాధితుల సంఖ్య పెరుగుతూనే ఉంది. అధికారులు వెంటనే స్పందించి వీధి కుక్కలను పట్టుకోవాలని పలువురు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో వీధి కుక్కలను పట్టుకోవాలని పలువురు ప్రజలు అడిషనల్ కలెక్టర్‌కు సైతం తెలిపారు. మున్సిపాలిటీ నిర్లక్ష్యంతోనే కుక్కలు ఇలా రెచ్చిపోతున్నాయని స్థానిక బాధిత ప్రజలు వాపోతున్నారు.











వీధి శునకాలతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఎటు నుంచి శునకాలు మూకుమ్మడిగా దాడులకు పాల్పడతాయోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. భైంసా పట్టణంలోని బట్టి గల్లి, కద్ద హెూటల్, బస్టాండ్ ఏరియా లాంటి తదితర ప్రాంతాల్లో ఎక్కడ చూసిన వీధికుక్కలు గుంపులు గుంపులుగా వందల సంఖ్యలో దర్శనమిస్తున్నాయి. ప్రధాన వీధులు, రహదారుల్లో గుంపులు గుంపులుగా సంచరిస్తూ ఆయా మార్గాలలో రాకపోకలు సాగించే వారిపై మూకుమ్మడిగా దాడులకు పాల్పడుతున్నాయి. రాత్రి సమయాల్లో రోడ్లపైకి రావాలంటే ప్రజలు వాహన దారులు భయపడుతున్నారు. ఎటు నుంచి వీధి శునకం తనపై దాడిచేస్తుందోనని ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని మరీ రాకపోకలు సాగిస్తునారంటే పరిస్థితి ఎలా ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. గడిచిన నెల రోజుల్లో 40 మందికిపైగా ప్రజలు వీధి కుక్కల దాడిలో గాయపడ్డారంటే పరిస్థితి ఎంత తీవ్రతరంగా ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. గత ఏడాది ఓ వ్యక్తి వీధి శునకం దాడిలో గాయపడి రేబీస్ వ్యాధితో మృతి చెందిన ఘటన కూడా ఉంది. దీంతో వీధి శునకాల దాడిలో తమ ప్రాణాలకు ముప్పు ఉందని ప్రజలు భయపడుతున్నారు. ఇటీవల పాఠశాలకు వెళుతున్న ఇద్దరు చిన్నారుపై వీధి కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. చుట్టుపక్కలవారు గుర్తించి కేకలు వేసి రక్షంచడంతో పెనుప్రమాదం తప్పింది. శునకాల దాడిలో గాయపడిన చిన్నారులను ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స చేయించారు. చిన్నారులను ఒంటరిగా బయటకు పంపించాలంటే తల్లిదండ్రులు భయపడుతున్నారు.

**వాహనదారులపై వెంటాడి మరీ దాడులు...**

భైంసా పట్టణంలోని ప్రధాన వీధుల్లో పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. ఈ రహదారిలో వీధి శునకాలు స్వైర విహారం చేస్తున్నాయి. ద్విచక్ర వాహనదారులను వెంటాడి మరీ దాడులకు పాల్పడుతున్నాయి. శునకాల దాడి నుంచి రక్షంచుకునే క్రమంలో వాహనదారులు రోడ్డు ప్రమాదాలకు గురి అవుతున్నారు. ఇటీవల ముథోలకు చెందిన టైలర్ భైంసా నుండి వస్తున్న తరుణంలో శునకాలు వెంటపడడంతో తప్పించుకోపోయి వాహనం అదుపు తప్పి ప్రాణాలు కోల్పోయారు. ఇలాంటి ఘటనలు అనేకం ఉన్నాయి.

**పిచ్చికుక్కలతో పెను ప్రమాదం...**

వీధుల్లో విచ్చలవిడిగా కుక్కలు పెరిగి పోవడం ఒక సమస్య అయితే ప్రస్తుతం శీతాకాలం కావడంతో పిచ్చికుక్కలు ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. గ్రామాల్లో పిచ్చిపట్టిన కుక్కలు సంచరిస్తున్నాయని ఎప్పుడు ఎలాంటి ప్రాణహాని జరుగుతుందోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వీధి శునకాలు పెరిగిపోయి అవికాస్త వ్యాధుల బారిన పడడంతో ఇలాంటి ప్రమాద కరమైన దుస్థితి నెలకొంది ఆయా గ్రామాల వాసులు వాపోతున్నారు.

**వీధి కుక్కల బీభత్సం.. ఆసుపత్రికి క్యూ కట్టిన జనాలు...**

బైంసా పట్టణంలో కుక్కలు బీభత్సం సృష్టిస్తున్నాయి. సోమవారం బట్టి గల్లి, కద్ద హెూటల్, బస్టాండ్ ఏరియా లాంటి తదితర ప్రాంతాల్లో 25 మందికి పై కుక్కలు దాడి చేశాయి. దీంతో భైంసా ఏరియా ఆసుపత్రి మొత్తం కుక్క కాటుకు గురైన బాధితులతో నిండిపోయింది. అయితే నిమిష నిమిషానికి బాధితుల సంఖ్య పెరుగుతూనే ఉంది. అధికారులు వెంటనే స్పందించి వీధి కుక్కలను పట్టుకోవాలని పలువురు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో వీధి కుక్కలను పట్టుకోవాలని పలువురు డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ నిర్లక్ష్యంతోనే కుక్కలు రెచ్చిపోతున్నాయని ప్రజలు వాపోతున్నారు. బాధితులను అడిషనల్ కలెక్టర్ సాకేత్ పరామర్శించారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

**మంచిర్యాల, జనవరి 5 (ప్రభాత సమాచారం)**

ఎస్సీ సంక్షమ వసతి గృహాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి దుర్గాప్రసాద్ అన్నారు. సోమవారం వసతి గృహాల సంక్షమ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ పరిధిలో కొనసాగుతున్న సంక్షమ వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమైన పూర్తి సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల నమోదులో నిర్దేశించిన లక్ష్యన్ని పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని, వసతి గృహాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తత చర్యలు చేపట్టాలని తెలిపారు. అనంతరం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ పరిధిలోని వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ విద్యార్థులు తయారుచేసిన 2026 నూతన సంవత్సరం గ్రీటింగ్ కార్డులను జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ చంద్రయ్య, అన్ని శాఖల అధికారులకు అందించారు. ఎఎస్‌డబ్ల్యూఓ ధర్మానంద్ గౌడ్, డి.చందన, కుమారస్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**కడెం, జనవరి 5 (ప్రభాత సమాచారం)**



హైదరాబాద్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రానికి చెందిన సంపంగి వెంకటస్వామి(53) మృతి చెందాడు. వెంకటస్వామి గత కొన్ని సంవత్సరాల నుండి హైదరాబాద్ మూసాపేట్‌లో ఉంటూ సినిమా థియేటర్ మేనేజర్‌గా పని చేస్తున్నాడు. కాగా ఆదివారం రాత్రి 11 గంటల సమయంలో వెంకటస్వామి తన బైక్‌పై ఇంటికి వెళ్తుండగా రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రమాదంలో వెంకటస్వామి అక్కడికక్కడే చెందారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

## బైంసా ఏరియా ఆసుపత్రిలో అత్యాధునిక

# పరికరాలున్నా ప్రయోజనం లేదు

**ముథోల్, జనవరి 5 (ప్రభాత సమాచారం)**

పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని బైంసా ఏరియా ఆసుపత్రిలో అత్యాధునిక పరికరాలున్న ఇప్పటివరకు వాటిని ఇన్స్టాలేషన్ చేయకపోవడంతో సేవలు అందలేకపోతున్నాయని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు. సోమవారం ఆయన అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడారు. ముథోల్ నియోజకవర్గానికి పెద్ద ఆసుపత్రి బైంసా ఏరియా ఆసుపత్రి అని, రెండు వెంటిలేటర్లు ఇచ్చినప్పటికీ ఇప్పటికీ ఇన్స్టాలేషన్ చేయడం లేదన్నారు. అదేవిధంగా 5 బేబీ కేర్ వార్నర్ మిషన్ లు ఉన్నప్పటికీ వాటిని ఉపయోగంలోకి తేనందున పేద ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లి లక్షలు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. మొబైల్ ఎక్సరే మిషన్ ఉన్నప్పటికీ ఇప్పటికీ ఉపయోగంలోకి రాలేదంటే అధికార యంత్రాంగ నిర్లక్ష్యం అద్దం పడుతుందన్నారు. బ్లడ్ బ్యాంకులో అన్ని పరికరాలు ఉన్నప్పటికీ ఉద్యోగుల భర్తీ లేకపోవడంతో ఉపయోగంలోకి రావడం లేదన్నారు. నాలుగు సంవత్సరాల క్రితం అప్పటి ప్రభుత్వం ముధోల్‌లో 30 పడకల ఆసుపత్రి భవన నిర్మాణ పనులు ప్రారంభించినప్పటికీ ఇప్పటికి పనులు పూర్తి కాలేదని, తక్షణం పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. అదేవిధంగా బాసర లో 30 పడకల ఆసుపత్రి మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కుబీర్ మండలంలో 20వేల మంది గిరిజనులు ఉన్నారని, అక్కడ ఉన్న పి. హెచ్. సి. ని 30 పడకల ఆసుపత్రి గా మార్చాలని కోరారు. 2007లో గోదావరి పుష్కరాలు వస్తున్నాయని, మాస్టర్ ప్లాన్ అమలు చేస్తామని పలుమార్లు ప్రకటించినప్పటికీ బాసర మాస్టర్ ప్లాన్ పనులు అమలు కావడం లేదని, కోట్లాది మంది భక్తులు వస్తారని, బాసరఆలయ పునరనిర్మాణ పనులు చేపట్టాలని కోరారు. ఇందుకు దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ సానుకూలంగా స్పందించారు.

- ముధోల్‌లో 30 పడకల ఆసుపత్రి భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయండి
- కుభీర్ పీహెచ్‌సీని 30 పడకల ఆసుపత్రిగా మార్చండి
- పుష్కరాలు వస్తున్నాయి బాసర మాస్టర్ ప్లాన్ పనులు ప్రారంభించండి
- అసెంబ్లీలో ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్





## బెజ్జూర్ సామాజిక ఆస్పత్రికి

# నూతన భవనం మంజూరు చేయాలి

### ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు

**కాగజ్‌నగర్, జనవరి 5 (ప్రభాత సమాచారం)**

రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో వెంటిలేటర్ల కొరత ఉందని, సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు అన్నారు. సోమవారం రాష్ట్ర అసెంబ్లీ సమావేశంలో సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ.. బెజ్జూర్ సామాజిక ఆసుపత్రి శిథిలావస్థలో ఉందని, నూతన భవనం మంజూరు చేయాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లోని వారికి మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించేందుకు గాను ఆధునాతన వైద్య పరికరాలను మంజూరు చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. అలాగే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో విశ్వవి ద్యాలయం లేకపోవడంతో, కుమురం భీం యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు అసెంబ్లీలో డిమాండ్ చేశారు. ఆయన కాగజ్‌నగర్‌లో ఐటీఐ, పాలిటెక్నిక్ కాలేజీలతో పాటు కౌటాల, చింతలమానేపల్లి, పెంచికల్పేట్ మండలాల్లో ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అంతేకాకుండా, ఎయిడెడ్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలి

**ఖానాపూర్, జనవరి 5 (ప్రభాత సమాచారం)**

ఖానాపూర్ పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కోరారు. సోమవారం అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ.. పట్టణంలో ప్రతి సంవత్సరం 2000 మంది విద్యార్థులు ఇంటర్‌ను పూర్తి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశ్రమ పాఠశాలల్లో ఏఎన్ఎంలను నియమించాలని నియమించాలని ఆయన కోరారు.



# ఎన్ని కుట్రలు చేసిన న్యాయమే గెలిచింది

**జన్నారం, జనవరి 5 (ప్రభాత సమాచారం)**



మాజీ మంత్రి ఉపపక్ష నేత హరీష్ రావుపై ఫోన్ ట్యాపింగ్ పేరుతో ఆయనపై బురదజల్లి రాజకీయంగా ఇబ్బంది పెట్టాలని చూసిన రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు తీర్పు ఒక చెంపపెట్టు అని, బీఆర్ఎస్ పార్టీ మంచిర్యాల జిల్లా కార్యదర్శి జాడి గంగాధర్ అన్నారు. ఎటువంటి ఆధారాలు లేవని తెలిసినా కేవలం కక్షసాధింపు కోసమే సుప్రీంకోర్టు వరకు వెళ్లిన కాంగ్రెస్ ప్రభుత్వానికి అక్కడ చుక్కెదురు కావడం, కాంగ్రెస్ పార్టీ నాయకులకు చెంపపెట్టు అన్నారు. ఇకపై ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావుని విచారించేందుకు వీల్లేదని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేయడంతో ఆయనపై వచ్చిన ఆరోపణలన్నీ అబద్ధాలని తేలిపోయాయి. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న నాయకుల గొంతు నొక్కాలని చూస్తే ఫలితం ఇలాగే ఉంటుంది. హెచ్చరించారు. అక్రమ కేసులు పెట్టి వేధించడం మానుకొని, ఇప్పటికైనా ప్రభుత్వం పరిపాలనపై దృష్టి పెట్టాలన్నారు. అబద్ధపు ప్రచారాలు, రాజకీయ కుతంత్రాలు ఎంతో కాలం సాగవని, చివరికి ధర్మమే నిలబడుతుందన్నారు.

# సీఎం కప్ గ్రామస్థాయి ఎంపికల నమోదు

**మంచిర్యాల, జనవరి 5 (ప్రభాత సమాచారం)**

సి.ఎం. కప్ తెలంగాణ- 2025 (2వ ఎడిషన్) కొరకు గ్రామస్థాయి ఎంపికల నమోదు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి హనుమంత రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని విభాగాల క్రీడాకారులు గ్రామస్థాయి ఎంపికల కోసం తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు. https:satg.telangana.gov.in/cmcup అధికారిక వెబ్ సైట్ ద్వారా ఆసక్తి గల క్రీడాకారులు తక్షణమే తమ వివరాలు నమోదు చేసుకోవాలని, ఇతర వివరాల కొరకు 9963539234 నంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు.



## మామిడి పండ్ల ఎగుమతితో

# రైతులకు రెట్టింపు ఆదాయం

### జిల్లా ఉద్యాన అధికారి అనిత

**నెన్నెల, జనవరి 5 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో మేలు రకాలైన మా మిడి పండ్లు సాగవుతున్నాయని, వాటిని విదేశాలకు ఎగుమతి చేస్తే రైతులు రెట్టింపు ఆదాయం పొందే అవకాశం ఉందని జిల్లా ఉద్యాన అధికారి అనీత అన్నారు. ఎగుమతులపై ఆసక్తిగా ఉన్న రైతులకు అ పేడా సహకారంతో, ఉద్యాన శాఖ తగిన గైడెన్స్‌తో పాటు ప్రోత్సాహం ఇస్తుందన్నారు. అపేడా (అగ్రికల్చరల్ అండ్ ప్రోసెస్సెడ్ ఫుడ్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అథరిటీ)హైదరాబాద్, జిల్లా ఉద్యాన శాఖల ఆధ్వర్యంలో నెన్నెల మండలం చిత్తాపూర్ రైతు వేదికలో సోమవారం మామిడి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మార్కెటింగ్ మెలుకువలు, విదేశాలకు ఎగుమతి అవకాశాలు, సొంత బ్రాండింగ్‌పై రైతులు, ఉత్పత్తిదారుల సంస్థలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీహెచ్‌ఎస్‌వో మాట్లాడుతూ మన ప్రాంతంలో పండే బంగినపల్లి, దశేరి రకాలు ఎగుమతి చేయవచ్చన్నారు. ఎక్స్‌పోర్ట్ చే యాలంటే పూతదశ నుంచే తగిన చర్యలు చేపట్టాల్సి ఉంటుందన్నారు. పరిమితికి మించి రసాయన మందులు వాడకూడదని సూ చించారు. పండ్లలో రసాయన అవశేషాలు ఉంటే తిరస్కరణకు గు రవుతాయని చెప్పారు. నాన్యతప్రమాణాలు పాటిస్తేనే అంతర్జాతీ యంగా మంచి ధర లభిస్తుందన్నారు. అపేడా ప్రతినిధి ఎంఏ అబ్దుల్ ఖాదర్ తమ సంస్థ రైతులకు అందించే సేవలు, ఎగుమతుల్లో నిబం ధనల గూర్చి వివరించారు. దేశాలను బట్టి గైడ్‌లైన్స్ మారుతాయన్నారు. రైతులు ఇంపోర్ట్ ఎక్స్‌పోర్ట్ కోడ్ నంబరు, అపేడా రిజిస్ట్రేషన్, మెంబర్‌షిప్ (ఆర్‌సీఎంసీ) తీసుకోవాల్సి ఉంటుందన్నారు. నేరుగా ఎగుమతి చేయలేని రైతులకు ఈపాటికే అనుమతులు పొం దిన సంస్థల సాయంతో అమ్ముకునే వెసులుబాటును కూడా కల్పిస్తా మన్నారు. విలువ ఆధారిత ఉత్పత్తులైన జ్యూస్, ఆమ్‌చూర్, పౌడర్‌లతో మంచి ఆదాయం పొందవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో నెన్నెల, బెల్లంపల్లి, చెన్నూరు, మంచిర్యాల, హార్టికల్చర్ అధికారులు అరుణ్‌కుమార్, అర్చన, కళ్యాణీ, సహజ, టెక్నికల్ ఆఫీసర్ తిరుపతి, నెన్నెల ఏవో పుప్పాల సృజన, హెచ్‌ఈవో కుమార్ పాల్గొన్నారు.



# ఆదివాసీలపై ఫారెస్ట్ శాఖ జులుం సహించం



**ఆదిలాబాద్, జనవరి 5 (ప్రభాత సమాచారం)**

రెవెన్యూ భూమిలో ఫారెస్ట్ అధికారుల పెత్తనం ఏంటని? కలెక్టర్, ఇతర రెవెన్యూ అధికారులు ఫారెస్ట్ శాఖపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని, ఇండ్ల నిర్మాణం అడ్డుకుంటున్న ఫారెస్ట్ అధికారులపై వెంటనే చర్యలు తీసుకోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరిగేలా చూడాలని సీపీఎం సీనియర్ నేత ఏరియా కమిటీ కార్యదర్శి లంకా రాఘవులు, ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం సచిన్ డిమాండ్ చేశారు. సోమవారం సాత్నాల మండలం దుబ్బగూడ కోలాం ఆదివాసీల నిరాహార దీక్షలు మూడవ రోజు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే లు ఎందుకు ఆదివాసీలకు అండగా ఉండడం లేదని వారి పక్షన ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మంజుల, స్వామి, రామన్న, ఆదివాసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.



## మున్నూరుకాపు కార్పొరేషన్
# భవనానికి నిధులు కేటాయించాలి

**- మున్నూరుకాపు కార్పొరేషన్ భవనానికి నిధులు కేటాయించాలి**
**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను కలిసిన చిట్ల సత్యనారాయణ**

**మంచిర్యాల, జనవరి 5 (ప్రభాత సమాచారం)**
మున్నూరుకాపు కార్పొరేషన్ భవన నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు జిల్లా కేంద్రానికి చెందిన చిట్ల సత్యనారాయణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను కోరారు. శాసనసభలో సోమవారం ఆది శ్రీనివాస్‌తో పాటు ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని కలిసిన చిట్ల సత్యనారాయణ కార్పొ రేషన్ భవన నిర్మాణంతోపాటు మున్నూరుకాపు సమాజ అభివృద్ధికి తోడ్పా టునందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై సానుకూలంగా స్పందించిన ఆది శ్రీనివాస్, వేం నరేందర్ రెడ్డిలు సీఎం దృష్టికి తీసుకెళ్లడం ద్వారా జీవో విడుదలకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు సత్యనారాయణ తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌కూడా అసెంబ్లీ సమావేశాలు ముగియగానే ఈ విషయమై చర్చించి మున్నూరుకాపు అభివృద్ధికి సహాయ సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అంతకు ముందు విప్ ఆది శ్రీనివాస్‌ను సత్యనారాయణ శాలువాతో ఘనంగా సత్కరించారు.

# జాతరను విజయవంతంగా నిర్వహించాలి

**- కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంత్**
**- గంగాపూర్ జాతర ఏర్పాట్ల పరిశీలన**



**రెబ్బెన, జనవరి 5 (ప్రభాత సమాచారం)**
రెబ్బెన మండలంలోని గంగాపూర్ జాతర ను విజయవంతంగా నిర్వహించాలని ఎస్పీ నితికాపంత్ అధికారులకు సూచిం చారు. గంగాపూర్ గ్రామంలోని వేంకటేశ్వ రస్వామి ఆలయాన్ని ఎస్పీ నితికా పంత్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ రానున్న జాతరను శాంతియుతంగా, సాఫీగా నిర్వహిం చేందుకు చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు. ఆలయ ప్రాంగణం, పరిసర ప్రాంతాలను పరిశీలించి జాతరను విజయవంతంగా నిర్వహించేలా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. గుంపుల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, అత్యవసర సేవలు, భక్తులకు అవసరమైన సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, పార్కింగ్ ప్రాంతాలు, ఊరేగింపు మార్గాలు, సున్నిత ప్రాంతాల్లో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవాలయ కమిటీతో పాటు ఇతర శాఖలతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. జాతర ను శాంతియుతంగా, క్రమబద్ధంగా నిర్వహించేందు కు అవసరమైన అన్నిఏర్పాట్లు చేస్తున్నామని ఎస్పీ తెలిపారు. ఎస్పీ వెంట సీఐ సంజయ్, ఎస్సై వెంకటకృష్ణ, ఆలయ నిర్వహకులు పాల్గొన్నారు.





## రైతు సమస్యలు పరిష్కరించకపోతే
# ప్రాణ త్యాగానికైనా సిద్ధం
### ఆదిలాబాద్ కలెక్టరేట్ ముందు జోగు రామన్న ధర్నా

**ఆదిలాబాద్, జనవరి 5 (ప్రభాత సమాచారం)**
కాంగ్రెస్ ఎంపీ, ఎమ్మెల్యేలకు రైతుల గురించి పట్టింపు లేదని మాజీ మంత్రి జోగు రామన్న విమర్శించారు. ఎంపీ, ఎమ్మెల్యేలకు రైతుల సమస్యలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి బాటలోనే బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు కూడా నడుస్తున్నారని అన్నారు. రంగు మారిన సోయాబీన్ కొనుగోలు చేయాలని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులు సోమవారం కలెక్టరేట్‌ను ముట్టడించారు. కలెక్టరేట్ గేటు ముందు బైఠాయించి ఆందోళనలు చేపట్టారు. పంట కొనుగోలు చేసేంత వరకు ఆందోళనలు చేస్తామని ప్రకటించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంటలు కొనుగోలు చేయడం లేదని మాజీ మంత్రి జోగు రామన్న తెలిపారు. కలెక్టరైనా పంటలను కొనుగోలు చేయాలని కోరారు. 1300 క్వింటాళ్ల సోయాబీన్ మార్కెట్ యార్డులో ఉందని పేర్కొన్నారు. ఇప్పటికైనా రైతు సంఘాలతో కలెక్టర్ మాట్లాడాలన్నారు. బేల మార్కెట్‌లో రైతుల పరిస్థితి ఘోరంగా ఉందని అన్నారు. కలెక్టర్‌కు కూడా చీమకుట్టినట్లుగా లేదని మండిపడ్డారు. యూరియా యాప్ పెట్టారు.. కానీ షాపుల్లోనే యూరియా లేదని జోగు రామన్న విమర్శించారు. నాలుగు రోజుల నుంచి యూరియా బుక్ చేసినా దొరడకం లేదని తెలిపారు. రైతు సమస్యలు పరిష్కరించకపోతే ప్రాణ త్యాగానికైనా సిద్ధమని ప్రకటించారు. రైతుల సమస్యలపై రేపు ఆదిలాబాద్ జిల్లా బంద్‌కు పిలుపునిచ్చామని తెలిపారు. రేపటి బంద్‌తోనైనా మార్పు రాకపోతే కార్యాచరణను ప్రకటిస్తామని హెచ్చరించారు. రైతులు ఆత్మహత్యలు చేసుకోవద్దని సూచించారు.

విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
తెలుగులో తప్పులు లేకుండా రాయగలిగి సామాజిక స్పృహతో స్పందించే ఉత్సహం, అవినీతి, అక్రమాలు వెలికితీసే ధైర్యం, ప్రశ్నించే తత్వం ప్రజా సమస్యలను వెలికితీసి పాత్రికేయ వృత్తిలో రాణించాలనే ఆసక్తి మీలో ఉందా.. ఆ అవకాశాన్ని ప్రభాత సమాచారం దినపత్రిక కల్పిస్తుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల జిల్లాలోని మండల కేంద్రాల్లో, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో విలేకరులుగా పనిచేసేందుకు ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
సయ్యద్ కరీం, ఎడిటర్ - ప్రభాత సమాచారం తెలుగు దినపత్రిక
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

# గ్రామాల అభివృద్ధే బీజేపీ పార్టీ లక్ష్యం

**ఖానాపూర్, జనవరి 5 (ప్రభాత సమాచారం)**
కేంద్ర ప్రభుత్వం నిధులతోనే గ్రామపంచాయతీల అభివృద్ధి చెందుతుంది.. అని అందుకే కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది అని ఉమ్మడి జిల్లా ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు నగేష్ పేర్కొన్నారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని రాజురా, చందు నాయక్ తాండ, సింగపూర్, ఎక్బల్పూర్, సూర్జాపూర్, రంగపేట్ గ్రామాల్లో సోమవారం నిర్మల్ జిల్లా బీజేపీ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్‌తో పర్యటించరు. బీజేపీ మండల అధ్యక్షుడు పుప్పాల ఉపేందర్ అధ్యక్షత ఏర్పాటు చేసిన భాజపా తరపున గెలిచిన సర్పంచ్ వార్డు సభ్యులను సన్మానించారు. సుర్జాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని లక్ష్మ వెంకటేశ్వర స్వామి ఆలయంలోను, పెద్దమ్మ తల్లి ఆలయంలోని పూజలు నిర్వహించారు. అనంతరం పది లక్షల వ్యయంతో ధర్మశాలల పనులకు కోసం శంకుస్థాపన చేశారు.

**గ్రామల అభివృద్ధి కోసం ఎంపీ నిధులు ఇస్తా...**
గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని, బీజేపీ సర్పంచ్‌లకు తోడుగా ఉంటూ గ్రామల అభివృద్ధి కోసం ఎంపీ నిధులు ఇస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచులు మల్లేష్, రెడ్డి లక్ష్మనరేందర్, రాధ, హేమ్లానాయక్, ఉప సర్పంచ్ లచ్చన్న, విలాస్, గంగన్న, ప్రభాకర్, వెంకటేష్, బీజేపీ నాయకులు, పిట్టల భూమన్న, అల్లాకొండ మల్లేష్, మహేందర్, తోకల బుచ్చన్న, రమణ రావు, పుప్పాల పవన్, కాలేరి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేను కలిసిన జన్నారం
# మాజీ జడ్పీటీసీ చంద్రశేఖర్

**జన్నారం, జనవరి 5 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండల మాజీ జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్ సోమవారం హైదరాబాద్‌లో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్‌ను కలిశారు. మండలంలో నెలకొని ఉన్న పలు సమస్యల పరిష్కారంపై చర్చించారు.

